
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



కృష్ణా జిల్లా వార్తలు

మంగళవారం 9 సెప్టెంబరు 2025

యూరియాపై ఆందోళన వద్దు

అవసరానికి తగ్గట్టుగా సరఫరా చేస్తున్నాం

కలెక్టర్ బాలాజీ వెల్లడి



మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో యూరియా సరఫరాపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరానికి తగ్గట్టుగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ బాలాజీ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సోమవారం ఆయన మీడియాతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో రైతులకు సరఫరా చేస్తున్న యూరియా, లభ్యత వివరాలను ఆయన తెలియచేశారు. జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఈ నెల 1 నుంచి నేటి వరకు 3,180 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలుపుతూ సోమవారం రాత్రికి 1,371 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని, మరో రెండు రోజుల్లో ఇంకొక 1,200 టన్నులు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. రానున్న పదిరోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా కొనసాగుతుందన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్స్

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో యూరియా కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాకు అదనంగా యూరియాను తీసుకొచ్చి అన్ని ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికను రూపొందించామన్నారు.

తహసీల్దార్ల కోసం తహతహ

రెవెన్యూ శాఖను తహసీల్దార్ల కొరత పీడిస్తోంది. సీనియారిటీ కలిగిన వారికి కనీసం అడ్‌హక్ ప్రమోషన్లు కల్పించటంలో కృష్ణాజిల్లా యంత్రాంగం అంతులేని తాత్సారం చేస్తోంది. దీంతో తహసీల్దార్ల కొరత ఏర్పడి జూనియర్ డిప్యూటీ తహసీల్దార్లు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్నారు. డీటీలుగా తమ పనిని సక్రమంగా చేయలేక, తహసీల్దార్లుగా, అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా బండెడు పనిచేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు నిర్ణీత సమయంలో పనులు జరగని దుస్థితి కూడా ఏర్పడుతోంది.

ఉమ్మడి కృష్ణాలో 20 పోస్టులు ఖాళీ

తహసీల్దార్ ఆఫీసులు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్ సెక్షన్లలో..

- జూనియర్ డీటీలకు ఇన్‌చార్జులుగా అదనపు బాధ్యతలు
- రెగ్యులర్ డీటీలు, 2018 పీడీటీ మధ్య సీనియారిటీ వివాదం
- న్యాయస్థానంలో కేసులు.. ఇప్పటికీ పరిష్కారం కాక అవస్థలు
- మిగిలిన జిల్లాల్లో అడ్‌హక్ పదోన్నతులతో కొంచెం బెటర్
- రెగ్యులర్ తహసీల్దార్లు లేక ప్రజలకు ఇబ్బందులు

(ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం/విజయవాడ) : ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం 20 మంది తహసీల్దార్ల కొరత ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట, వత్సవాయి, ఏ.కొండూరు, మైలవరం కార్యాలయాల్లో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. వీరి స్థానంలో జూనియర్ డీటీలు ఇన్‌చార్జులుగా ఉన్నారు. తిరువూరు, నందిగామ ఆర్డీవో కార్యాలయాల్లో ఇద్దరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల (ఏవో) పోస్టుల్లో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో రెండు సెక్షన్ల పరిధిలో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. ఇన్‌చార్జులే ఉన్నారు. విజయవాడ సబ్ కలెక్టరేట్‌లో మరో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) పోస్టులో రెగ్యులర్ తహసీల్దార్ లేక పోవడంతో ఇన్‌చార్జే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఏలూరు

మిగతా 6లో..

జాప్యంతో ఇబ్బందులు

అడ్‌హక్ పదోన్నతులు కల్పించటంలో జరుగుతున్న అంతులేని జాప్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్ తహసీల్దార్ల స్థానంలో డీటీలు ఇన్‌చార్జులుగా ఉండటం వల్ల రెండు పనులూ వారే చేయాల్సి వస్తోంది. డీటీలు పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే తహసీల్దార్లుగా ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ప్రజలు పనులు కాక ఇబ్బందులు పడుతున్నారు. పదేపదే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.



అడ్‌హక్ బదిలీలకు అంతులేని తాత్సారం

అన్ని జిల్లాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్ల కొరతను దృష్టిలో ఉంచుకుని అడ్‌హక్ పదోన్నతులు కల్పిస్తున్నారు. పొరుగున ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలోని ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం తదితర జిల్లాల పరిధిలో అడ్‌హక్ పదోన్నతులు కల్పించారు. ఈ పదోన్నతుల కారణంగా సీనియారిటీ కలిగిన డిప్యూటీ తహసీల్దార్లను తహసీల్దార్లుగా తాత్కాలికంగా పదోన్నతి కల్పించారు. దీంతో రెగ్యులర్ తహసీల్దార్ల ఇబ్బందులు తొలగిపోయాయి. తహసీల్దార్లుగా తాత్కాలికంగా వారికి పదోన్నతులు కల్పించినా డిప్యూటీ తహసీల్దార్ల వేతనాలనే వారు తీసుకుంటారు. రెగ్యులర్ తహసీల్దార్లుగా వ్యవహరిస్తుంటారు.

గొడుగుపేట వేంకటేశ్వరస్వామి భూములను పరిరక్షిస్తాం



- గొల్లపూడిలో విజయవాడ ఉత్సవ్‌కు మాత్రమే తాత్కాలికంగా..
- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోట్లాది రూపాయల విలువైన గొల్లపూడిలోని ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా మంత్రి సోమవారం ఆలయానికి విచ్చేశారు. కమిటీ చైర్మన్ వడ్లమూడి నరసింహారావు, పాలకవర్గ సభ్యులు, కార్పొరేటర్ అన్నం ఆనంద్, టీడీపీ నాయకుడు కట్టా అంజిబాబు ఆయనకు స్వాగతం పలికారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'అయ్యో స్వామీ..' కథనంపై మంత్రి మాట్లాడారు. విజయవాడ ఉత్సవ్‌కు మాత్రమే ఆలయానికి చెందిన గొల్లపూడిలోని భూములను తాత్కాలికంగా తీసుకుంటున్నారన్నారు. ఎండోమెంట్స్ చట్టం, హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం ఆలయ భూములను ఏ విధంగానూ ప్రభుత్వం వెంటనే తీసుకునేందుకు అవకాశాలు లేవన్నారు. తనవంతుగా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడానన్నారు. గొల్లపూడిలో రూ.400 కోట్ల విలువైన 40 ఎకరాల ఆస్తికి ఆదాయ మార్గాలపై భవిష్యత్తులో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆలయం ఆదాయ పెంపుదలకు పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పీవీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏ పనికి ఎంత రేటో బోర్డు పెట్టండి

నాలుగేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా

అయినా కనీసం పట్టించుకోలేదు

- తరకటూరుకు చెందిన తల్లీకొడుకులు మీకోసంలో అర్జీ
- కలెక్టరేట్‌కు పురుగుమందు డబ్బాతో వచ్చి వినతి



కలెక్టరేట్‌లో మీడియాకు తమగోడు చెప్పుకొంటున్న తల్లీకొడుకులు


ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : వ్యవసాయ భూమికి సంబంధించి అన్ని పత్రాలు ఉన్నా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకుండా గూడూరు మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులు జాప్యం చేస్తున్నారంటూ తరకటూరుకు చెందిన తల్లీకొడుకులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేశారు. రెవెన్యూ అధికారుల తీరుతో విసిగిపోయినవారు.. ఏ పనికి ఎంత రేటో తహసీల్దార్ కార్యాలయం వద్ద బోర్డు ఏర్పాటుచేస్తే, అప్పు చేసైనా నగదు చెల్లించి పని చేయించుకుంటామన్నారు.

నాలుగేళ్లుగా జాప్యం

తరకటూరు గ్రామానికి చెందిన కోన భాస్కరరావు కుటుంబానికి పొలం ఉంది. ఆర్ఎస్ నెంబరు 48/17లో 50 సెంట్ల భూమి,

మిగతా 6లో..





చకచకా

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. క్యూ మార్గాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. అలాగే, ఇంద్రకీలాద్రి గోడలకు చూడచక్కని బొమ్మలతో రంగులు అద్దుతున్నారు. పదుల సంఖ్యలో కార్మికులు రోజూ ఈ పనుల్లో నిమగ్నమై కనిపిస్తున్నారు.

అతివేగంతో అనర్థాలు

రెండు జిల్లాల్లో ఆరు నెలల్లో 589 ప్రమాదాలు

201 మంది మృతి, 512 మందికి గాయాలు

- జాతీయ రహదారులపై 268, రాష్ట్ర రహదారులపై 86
- ఇతర రోడ్లపై 235 ప్రమాదాలు - ద్విచక్ర వాహనాలతోనే అధికంగా..

మితిమీరిన వేగం దారి తప్పుతోంది. ప్రయాణం ప్రాణాలు తీసేస్తోంది. గత ఆరు నెలల కాలంలో జాతీయ, రాష్ట్ర, అంతర్గత రహదారులపై నిర్దిష్ట వేగానికి మించి ప్రయాణించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మలుపులు, రోడ్ల కూడళ్లు, బ్లాక్ స్పాట్‌లున్నాయని తెలిసీ అతివేగంతో వెళ్లడం వల్లే అత్యధిక ప్రమాదాలు జరిగినట్లు తాజా క్రైం లెక్కలు చెబుతున్నాయి.

8



ఇటీవల బీఆర్‌టీఎస్ రోడ్డులో జరిగిన ఓ ప్రమాదం (ఫైల్)

పేరుకే రాష్ట్ర పండుగ.. నిధులివ్వరు నిండుగా..

- దసరా ఉత్సవాల ఖర్చు భారమంతా దేవస్థానంపైనే
- రాష్ట్ర హోదా కల్పించినా పైసా విదల్చని ప్రభుత్వాలు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : 'రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఒకటి. ఇక్కడ ఏటా జరిగే దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తున్నాం.' 2017లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం చేసిన ప్రకటన ఇది. నాటి నుంచి ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు రాష్ట్ర పండుగగానే జరుగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా నిధుల కేటాయింపులో మాత్రం స్పష్టత లేదు. దసరాను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం తప్ప అందుకు అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయట్లేదు. ఆ భారమంతా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంపై పడుతోంది.

అక్కడ బతుకమ్మ.. ఇక్కడ దసరా ఉత్సవాలు

ఆంధ్రాలో దసరా శరన్నవరాత్రులు ప్రారంభమైతే, తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ఆరంభమవుతాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగాక బతుకమ్మను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించుకుని ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం దసరాను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కానీ, ఎలాంటి

మిగతా 6లో..

విజయపథంలో..

విజయ డెయిరీ 2024-25 టర్నోవర్ రూ.1,200 కోట్లు

- కృష్ణామిల్క్ యూనియన్‌కు రూ.29 కోట్ల నికర లాభం
- రూ.92 కోట్ల నుంచి రూ.230 కోట్లకు చేరిన రిజర్వు నిధులు
- 2025-26కు రూ.1,350 కోట్ల టర్నోవర్ లక్ష్యం
- బుడమేరు ముంపు సమస్యను ఎదుర్కొని విజయం దిశగా..
- వార్షిక వివరాలను వెల్లడించిన చైర్మన్ చలసాని



(ఆంధ్రజ్యోతి, విజయవాడ/చిట్టినగర్) : కృష్ణామిల్క్ యూనియన్ మరోమారు 'విజయా'ల రికార్డులను తిరగరాసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,210 కోట్ల టర్నోవర్ సాధించి దుమ్ము దులిపింది. ముగిసిన ఆర్థిక సంవత్సరాల ఫలితాలను కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్‌గా చలసాని ఆంజనేయులు సోమవారం చిట్టినగర్‌లోని మిల్క్‌ఫ్యాక్టరీలో మీడియాకు వెల్లడించారు. ముగిసిన ఆర్థిక సంవత్సరంలో విజయ డెయిరీ రూ.29 కోట్ల నికర ఆదాయాన్ని పొందింది. నాలుగు త్రైమాసికాల్లో రూ.46 కోట్లను బోనస్‌గా ఇచ్చినప్పటికీ ఇంత భారీ ఆదాయాన్ని సాధించటం గమనార్హం. ప్రస్తుత ఏడాది విజయాకు రూ.23 కోట్ల నిధులు రిజర్వులో ఉన్నాయి. చైర్మన్‌గా చలసాని ఆంజనేయులు వచ్చాక ఆరేళ్ల పాలకవర్గంలో రూ.92 కోట్ల రిజర్వు నుంచి

మిగతా 6లో..

అవరోధాలను అధిగమించి..

కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్‌గా చలసాని ఆంజనేయులు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 'విజయ'పథం కొనసాగుతోంది. బుడమేరు ముంపు సమయంలో ముంపు బారిన పడి 49 రోజుల పాటు చిట్టినగర్ పాలఫ్యాక్టరీ మూతపడింది. సుమారు రూ.50 కోట్ల మేర నష్టం వచ్చింది. బుడమేరు వరదల కంటే ముందే రూ.200 కోట్లతో వీరవల్లిలో కంప్యూటరైజ్డ్, మెకనైజ్డ్ డెయిరీని నిర్మించారు. వీరవల్లిలోని పాలఫ్యాక్టరీ ద్వారా బుడమేరు వరదల్లో కూడా పాలకు కొరత రాకుండా విజయా డెయిరీ చర్యలు తీసుకుంది. ఏటా రైతులకు బోనస్ ఇవ్వటం అనేది సంస్థకు ఖర్చుతో కూడుకున్న విషయమే అయినా బుడమేరు వంటి విపత్తులో కూడా బోనస్‌ను ప్రకటించింది. ప్రతి త్రైమాసికానికి బోనస్‌ను ప్రకటించడం విజయాకే దక్కింది. ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.46 కోట్లను బోనస్‌గా ప్రకటించింది. మరో రూ.15 కోట్ల మేర పాడి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసింది. మిల్క్‌ఫ్యాక్టరీకి జరిగిన నష్టాన్ని కూడా పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేసి గణనీయంగా పూడ్చారు. విజయా డెయిరీకి ఇప్పుడు అప్పులు అనేవి దాదాపు లేవు. నికర నిల్వలోనే ఉండటం డెయిరీలకు ఆదర్శంగా నిలిచింది.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు నం.1) మెస్సర్స్ అంజనేయ మెడికల్స్, డి.నం.11-24-21/2, చిప్పడవారి స్ట్రీట్, విజయవాడ-520001. నం.2) శ్రీ అత్యం హేమంత్ కుమార్, తండ్రి నాగ రాజా రావు, డి.నం.9-76-10, గీతా బ్రాండ్ లేన్, హిందూ హై స్కూల్ సమీపాన, కొత్తపేట్, విజయవాడ-520001. నం.3) శ్రీమతి అత్యం వెంకట కన్య కుమారి, భర్త హేమంత్ కుమార్, డి.నం.9-76-10, గీతా బ్రాండ్ లేన్, హిందూ హై స్కూల్ సమీపాన, కొత్తపేట్, విజయవాడ-520001 వారి నుండి 22.05.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 21.05.2025 నాటికి రూ.17,61,078/- (రూపాయలు పదిహేడు లక్షల అరవై ఒక్క వేల డెబ్బై ఎనిమిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

(శ్రీ అత్యం హేమంత్ కుమార్ తండ్రి నాగ రాజ రావుకు చెందిన ఆస్తి)

ఐటం నం.1: కృష్ణాజిల్లా, గొల్లపూడి గ్రామం, విజయవాడ గ్రామీణ మండలం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాత డి.నం.లు 23-41/4 & 23-46 సమీపాన, ఆర్ఎస్ నం.లు 188/1 & 534/1 వద్ద గల 15 చ.గ.ల విస్తీర్ణ అవిభాజ్య మరియు అనిర్దేశిత ఉమ్మడి వాటా యావత్తు **సరిహద్దులు:** తూర్పు: బి.కృష్ణమూర్తి ఆస్తి, దక్షిణం: నడక మార్గం / జాతీయ రహదారి నం.9కి రోడ్డు, పశ్చిమం: టి. రాజేలమ్మ ఆస్తి, ఉత్తరం: వేణుగోపాలస్వామి వారి దేవస్థాన ఆస్తి.

ఐటం నం.2: పైన పేర్కొన్న ఐటం నం.1 షెడ్యూల్ స్థలంలో షాప్ నం.జిఎస్-63, గ్రౌండ్ ఫ్లోర్, 336 చ.అ.ల ప్లింత్ ఏరియాతో వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ మరియు కామన్ ఏరియా అన్ని అనుభోగ హక్కులు మరియు అన్ని దాని అనుబంధాలతో 110 చ.అ.ల కామన్ ఏరియా. **సరిహద్దులు:** తూర్పు: సెట్ బ్యాక్‌గా వదలి వేయబడిన ఖాళీ స్థలం, దక్షిణం: ఈ షాపు మరియు షాప్ నం.జిఎస్-62 మధ్యన ఉమ్మడిగోడ, పశ్చిమం: కామన్ కారిడార్, ఉత్తరం: ఈ షాపు మరియు షాప్ నం.జిఎస్-64 మధ్యన ఉమ్మడిగోడ.

రిజర్వు ధర: రూ. 14,00,000/-
(రూపాయలు పద్నాలుగు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
03-10-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ - విజయవాడ - భావనారాయణ స్ట్రీట్ శాఖ, డోర్ నం.11-13-22, సమ్మెటవారి స్ట్రీట్, ఆర్ఆర్ అప్పారావ్ స్ట్రీట్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001, టెలిఫోన్ నం.0866-2566100, సెల్ నం. 9347099335, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ - విజయవాడ - భావనారాయణ స్ట్రీట్ శాఖ, డోర్ నం.11-13-22, సమ్మెటవారి స్ట్రీట్, ఆర్ఆర్ అప్పారావ్ స్ట్రీట్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001, వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0866-2566100, సెల్ నం. 9347099335, 8925876329లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "ఎక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికనే విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చుల కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 06.09.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ముడా చైర్మన్ రాజీనామా ఆమోదం 6 దివి వాసులకు సాఫల్య పురస్కారాలు



దుర్గగుడిలో దసరా ఏర్పాట్లు, అభివృద్ధిపనులను పరిశీలిస్తున్న దేవదాయ కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఈవో శీనానాయక్, ఇంజినీరింగ్ అధికారులు

సామాన్య భక్తులు సంతృప్తి చెందేలా..

దుర్గగుడిలో దసరా ఏర్పాట్లు

» దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సామాన్య భక్తుల సంతృప్తే ధ్యేయంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని, సాంకేతికత వినియోగించి మరిన్ని సేవలు అందించే సంకల్పంతో ఉన్నామని దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ వివరించారు. విశ్వావసు నామ సంవత్సర దసరా ఉత్సవ ఏర్పాట్లు, ఇంద్రకీలాద్రి క్షేత్ర అభివృద్ధి పనులపై సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి, సమీక్ష నిర్వహించారు. కనకదుర్గానగర్ ప్రారంభం నుంచి ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్, కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డు, నిర్మాణంలో ఉన్న ప్రసాదం పోటు, అన్నదాన భవనాలు తదితర పనులను ఈవో, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న బెజవాడ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలకు దేశ వ్యాప్తంగా 10 లక్షలకు పైగానే భక్తులు తరలివస్తారని అంచనా కాగా, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఈవో సమీక్ష జరిపి అన్ని కోణాల్లో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. రాబోయే 10 రోజులు చాలా కీలకమన్నారు. ఏర్పాట్లు ఈనెల 15కి కచ్చితంగా పూర్తయ్యేలా ముందుకు సాగుతామని కమిషనర్ పేర్కొన్నారు. నూతన ప్రసాదాల పోటులో ప్రధానంగా అమ్మవారి ప్రసాదముల తయారీ జరుగుతుందని, నూతన అన్నదాన భవనంలో రెండు అంతస్తుల్లో బఫె విధానంలో భక్తులకు భోజన ఏర్పాట్లు చేసినట్టు కమిషనర్ తెలిపారు. ఈవో ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె.వి.ఎస్.ఆర్.కోటేశ్వరరావు, బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులపై సూచనలు చేస్తున్న దేవదాయ కమిషనర్

మెడికల్ కళాశాలపై

వైసీపీ ఆరోపణలు అర్థరహితం

» మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ కళాశాలను అభివృద్ధి చేస్తుంటే ప్రయివేటుపరం చేస్తున్నారని వైసీపీ నేతలు విమర్శించడం ఆశ్చర్యంగా ఉందని, వారి ఆరోపణలను ప్రజలు విశ్వసించరని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి వైద్యవిద్యను భ్రష్టు పట్టించారన్నారు. ఐదేళ్లలో మచిలీపట్నం మెడికల్ కళాశాలకు ఏ విధమైన వనరులు సమకూర్చలేకపోయారన్నారు. పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తుంటే కళాశాలను ప్రైవేట్‌పరం చేస్తున్నామని చెప్పడం దురదృష్టకరమన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. స్థానిక ప్రజలకు ఉన్నత వైద్యం, విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, మోటమర్రి బాబాప్రసాద్, కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, మరకాని సమతాకీర్తి, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, చిత్తజల్లు నాగరాము, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

ముడా చైర్మన్ రాజీనామా ఆమోదం

మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) చైర్మన్ మట్టాప్రసాద్ రాజీనామాను ఆమోదిస్తూ ప్రభుత్వం జీవో 935ను సోమవారం జారీచేసింది. గతనెల ఆగస్టు 22న మట్టాప్రసాద్ తన పదవికి రాజీనామా చేస్తూ లేఖ రాశారు. వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు. బీజేపీకి చెందిన మట్టాప్రసాద్‌ను ముడా చైర్మన్‌గా ఏడాదిపాటు కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయగా, 2024 నవంబరు 20న ఆయన బాధ్యతలు స్వీకరించారు. కేవలం 9నెలలపాటు పదవిలో కొనసాగిన ఆయన రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఆయనను ఇటీవల నియమించడంతో ముడా చైర్మన్ పదవిని వదులుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ముడా చైర్‌పర్సన్ పదవి ఖాళీ కావడంతో మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు ఈ పదవిని పొందేందుకు తెరవెనుక మంత్రాంగం నడుపుతున్నారు.



లిఖిత ఇన్‌ఫ్రా ప్రతినిధికి పురస్కారం అందిస్తున్న సురేష్ శర్మ, యూనియన్ నేతలు, దివి సారంగపాణి అయ్యంగార్‌ను సత్కరిస్తున్న యూనియన్ ప్రముఖులు

దివిప్రాంత వాసులకు సాఫల్య పురస్కారాలు

అవనిగడ్డ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ జాతీయ సమావేశాల్లో భాగంగా దివి ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు యూత్ సాఫల్య పురస్కారాలు అందుకున్నారు. విజయవాడలో జరిగిన యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో భాగంగా ఆదివారం ఈ పురస్కారాలను అందజేసింది. నాగాయలంక స్వశక్తితో ఇన్‌ఫ్రా రంగంలో దేశంలోనే అగ్రగామి సంస్థల్లో ఒకటైన లిఖిత ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీ అధినేతగా ఎదిగి జిల్లాలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గడ్డిపాటి శ్రీనివాసరావుకు, అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్‌కు, బొండాడ గ్రూప్స్ అధినేత బొండాడ రాఘవేంద్రరావుకు జీవిత సాఫల్య పురస్కారాలు లభించాయి. జర్నలిజంలో దాదాపు నాలుగు దశాబ్దాలపాటు విశేష సేవలందించిన కొత్తపల్లి భుజంగరావు (ఆంధ్రజ్యోతి), దివి సారంగపాణి అయ్యంగార్, సింహాద్రి కృష్ణప్రసాద్‌లకు జీవిత సాఫల్య పురస్కారాలు లభించాయి. యూనియన్ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ, ఆర్‌జెడి కస్తూరి, యూనియన్ నేతలు బడే ప్రభాకర్, సుధీర్, సాంబశివ, లేబాక నాగేశ్వరరావు, అప్పికట్ల శ్రీనివాసరావు, కోట సుబ్బారావు తదితరుల చేతులమీదుగా జీవిత సాఫల్య పురస్కారాలు అందుకున్న వారికి అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

కుప్పకూలింది!

రోడ్డునపడిన రోజువారి కూలీ కుటుంబం



పేలుడు ధాటికి ధ్వంసమైన ఇల్లు

ఎక్కడి నుంచో పొట్ట చేత్తో పట్టుకొని భార్యా పిల్లలను పోషించుకునేందుకు వెల్డింగ్ హెల్పర్‌గా వచ్చిన రోజువారి కూలీ ఎవరో స్వార్థానికి బలయ్యాడు. ఇంటి పెద్ద మృతితో ఆ కుటుంబం కుప్పకూలింది. తమకు న్యాయం చేయాలన్న భార్య పోరాటం అరణ్య రోదనగా మిగిలింది. ఇద్దరు పిల్లలతో ఆమె దిక్కుతోచని స్థితిలో సహాయం కోసం అర్థిస్తోంది.

» జూపూడి పేలుడు ఘటనలో దోషులెవరు
» దిక్కుకోల్పోయిన దినసరి కూలి కుటుంబం
» భార్య, పిల్లల ఆవేదన అరణ్యరోదనేనా..
» మిస్టరీగా బాణసంచా తయారీ వస్తువులు
» దోషులను శిక్షించి.. ప్రభుత్వం ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇబ్రహీంపట్నం మండలం జూపూడి శివారు భీమేశ్వరకాలనీలో ఈనెల 3న రెంటపల్లి కోటమ్మ ఇంట్లో జరిగిన పేలుడు వెనుక దోషులెవరు.. ప్రమాదానికి గల కారణంపై పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. పేలుడుకు బాణసంచా వస్తువులే కారణమని నిర్ధారణకు వచ్చినా.. వివరాలు గోప్యంగా ఉంచారు. అయితే ఇంటికి సమీపంలో బాణా సంచా తయారీకి ఉపయోగించే వస్తువులు పారేడం స్థానికంగా కలకలం రేపుతోంది. కొందరు వ్యక్తులు దీపావళి పండుగకు మందుగుండు సామగ్రి తయారు చేస్తున్నారనే అనుమానం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఇంట్లో గ్రిల్స్‌కు వెల్డింగ్ చేస్తుండగా మందుగుండు సామగ్రికి మంటలు అంటుకొని విస్ఫోటనం జరిగిందనే అనుమానం బలపడుతోంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోపి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దిక్కుతోచని స్థితిలో మృతుడి భార్య స్వాతి, తన ఇద్దరు పిల్లలతో పేలుడు జరిగిన ఇంటి వద్ద గ్రామస్థులతో కలిసి ఆదివారం రాత్రి నిరసనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పేలుడుతో శ్మశానంలా మారిన ఇంట్లో ఎవరూ లేరు. బాధితురాలి గోడు ఏ ఒక్క అధికారి, ప్రజా ప్రతినిధికి గాని వినిపించలేదు. పదేళ్లు కూడా నిండని ఇద్దరు పిల్లలతో ఏం చేయాలో తెలియని స్థితిలో స్వాతి ఆవేదన అరణ్యరోదనగా మిగిలింది.

ఫోరెన్సిక్ నివేదిక వచ్చేదెన్నడో..

పేలుడు ఘటన జరిగి వారం రోజులవుతున్నా ఇంకా నివేదిక రాలేదు. మరికొద్ది రోజులు పట్టే అవకాశం ఉంది. నివేదిక వచ్చి కుటుంబయజమాని జైలు కెళితే బాధిత కుటుంబానికి న్యాయం చేసేది ఎవరనే సందేహం వ్యక్తం అవుతుంది. అసలు బాణా సంచా తయారీ వెనుక ఉన్నది ఎవరనేది తేలాల్సి ఉంది. అనుమతులు లేకుండా బాణా సంచా తయారీ ఎలా చేస్తున్నారనే దానిపై విచారణ చేయాల్సి ఉంది. జరిగిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



మృతుడు గోదా గోపి(ఇన్‌సెట్), దిక్కుతోచని స్థితిలో భార్య, పిల్లలు

15 కుటుంబాలకు ఉల్లిపాయ బాంబుల తయారీ వస్తువులు

భీమేశ్వర కాలనీలో ఉల్లిపాయబాంబులు తయారు చేయమని ఓ వ్యక్తి సుమారు 15 కటుంబాలకు వస్తువులు ఇచ్చినట్టు సమాచారం. 100 ఉల్లిపాయ బాంబులు చుడితే రూ.40ల చొప్పున వస్తాయని కొందరు పని చేసేందుకు ఒప్పుకున్నట్టు తెలిసింది. ఈక్రమంలోనే పేలుడు జరిగిన కుటుంబ యజమాని పేలుడు సామగ్రి గురించి అవగాహన లేక నిర్లక్ష్యంగా ఇంట్లో ఉంచడం.. వెల్డింగ్ సమయంలో నిప్పురవ్వలు ఎగసిపడి జరిగిన పేలుడులో అమాయకుడు మరణించడం జరిగింది. ఘటనలో నిందితులను గుర్తించి గోదా గోపి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ఇంటి సమీపంలో బాణాసంచా తయారీ వస్తువులు

వెలంపల్లీ.. వాస్తవాలు తెలుసుకో!

» రైతుల అంగీకారంతోనే తాత్కాలికంగా దసరా ఉత్సవ్‌కు కలెక్టర్ నేతృత్వంలో లీజుకు గొల్లపూడి స్థలం

» గన్నే వెంకట నారాయణ ప్రసాద్



విజయవాడ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : దసరా ఉత్సవాల నేపథ్యంలో నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవ్-2025లో అంతర్భాగంగా మాత్రమే గొల్లపూడిలో తాత్కాలిక ఎగ్జిబిషన్‌ను నిర్వహించటం జరుగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకటనారాయణ ప్రసాద్ అన్నారు. దేవదాయశాఖకు చెందిన స్థలాన్ని లీజుకు తీసుకున్న రైతుల నుంచి ఎగ్జిబిషన్ కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కొద్ది రోజుల కార్యక్రమానికి వారి అనుమతితో తాత్కాలికంగా స్థలాన్ని తీసుకోవటం జరిగిందే తప్ప.. మరో ఉద్దేశ్యం కాదన్నారు. సోమవారం వెలంపల్లి వ్యాఖ్యలను మీడియా ఎదుట గన్నే తీవ్రంగా ఖండించారు.

వెలంపల్లి శ్రీనివాసరావు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్' కు అడ్డంకులు సృష్టించే కుట్రకు తెరతీసాడని విమర్శించారు. వాస్తవాలు మరుగనపెట్టి నిరాధార ఆరోపణలు చేయటం తగదన్నారు. స్థలాన్ని లాగేసుకుంటున్నట్టు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహించటానికి విజయవాడలో స్థలం లేదు కాబట్టే.. గొల్లపూడిలోని స్థలంలో 45 రోజుల పాటు నిర్వహించేందుకు తీసుకోవటం జరిగిందన్నారు. రైతులకు 2026 వరకు లీజు గడువు ఉందని చెప్పారు. దేవాలయ ఆస్తులను కబ్జా చేసిన చరిత్ర వెలంపల్లికి ఉందన్నారు. ఎన్ని ఆరోపణలు చేసినా విజయవాడ ఉత్సవ్ 2025ను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

రైతుపోరు పేరుతో ఉనికి కాపాడుకునే యత్నం

» తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్



నందిగామ: రైతుపోరు పేరుతో తన ఉనికి కాపాడుకోవడానికి వైసీపీ ప్రయత్నిస్తున్నదని తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌కు రైతులకు సరిపడా యూరియా అందించేందుకు ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపట్టిందన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టేందుకుగాను 70శాతం ఎరువులు మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు అందించిందన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై పీడీ కేసులు నమోదు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుసేవలో ఉన్న కూటమిపై వైసీపీ దిగజారుడు కార్యక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం ఎవరెన్ని విమర్శలు చేసినా.. అన్నదాతలకు అవసరమైన మేర ఎరువులు అందించడమే లక్ష్యమని జ్వాలాప్రసాద్ అన్నారు.

జిల్లాలో 73శాతం స్మార్ట్ కార్డుల పంపిణీ

» పోర్టబిలిటీతో వెనుకబడ్డ అర్బన్

మొగల్రాజపురం : ఎన్టీయార్ జిల్లాలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ 73శాతంకు చేరింది. మొత్తం జిల్లాలో 5లక్షల 87 వేల 46 కార్డులు ఉండగా సోమవారం నాటికి 4లక్షల 30వేల వరకు పంపిణీ చేశారు. మొత్తం 18 మండలాలలకుగాను వీరులపాడు 87శాతంతో ముందుంది. విజయవాడ అర్బన్‌లో మూడు సర్కిల్స్ కలిపి 2లక్షల 61వేల 300 కార్డులు ఉండగా ఇప్పటి వరకు 1లక్ష 62వే ల కార్డులను పంపిణీ చేశారు. నగరంలో పంపిణీ శాతం పెరగకపోవడానికి ప్రధాన కారణం పోర్టబిలిటీ. కార్డుదారులు ఇళ్లు మారి వేరే డివిజన్‌కు వెళ్లినా, వేరే మండలానికి వెళ్లినా, వేరే జిల్లాకు వెళ్లినా పోర్టబిలిటీ విధానంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే విధానం ఉండటంతో కార్డుల చిరునామా, రేషన్ షాపును మార్చుకోలేదు. దీంతో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పలుసార్లు ఇల్లు మారిన వాళ్లు తమకార్డు ఎక్కడుందో తెలియక డిపోల చుట్టు తిరుగుతున్నారు.

మ్యాపింగ్‌తో సమస్యలు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాలు ఏర్పాటు, మున్సిపల్ వార్డు, కార్పొరేషన్ డివిజన్‌లకు బదులు సచివాయాల పరిధి ఏర్పాటుచేసి ఇళ్లను మ్యాపింగ్ చేశారు. తరువాత రైస్‌కార్డుల పేరుతో అప్పటి వరకు ఉన్న డబ్ల్యుఎపి, జెఎపి, టిఎపి, ఆర్ఎపి పేర్లతో మండలానికి ఒక కోడ్ పెట్టి ఉన్న రేషన్ కార్డులను28 సీరీస్‌తో పాత చిరునామాలతో ముద్రించారు. అప్పట్లోనే చాలా మంది రైస్ కార్డులు ఈ గందరగోళానికి తీసుకోలేదు. ఈ ప్రభావం ఇప్పుడు పడింది. తమ వద్ద ఉన్న రైస్ కార్డులో కార్డుదారుని చిరునామా ఒక చోట ఉంటే ఎక్కడో దూరంగా ఉన్న రేషన్ షాపు నెంబరు ఉంది. ఇపుడు ఆ రైస్ కార్డులు పట్టుకుని చాలామంది తమ కార్డు డిపో పరిధిలో ఏ సచివాలయంలో ఉందో తెలుసుకునే పనిలో పడ్డారు.

వెబ్‌సైట్‌లు పనిచేయక

పౌరసరఫరాల వెబ్‌సైట్స్ వాడకం మీద అవగాహన ఉన్న వారు, రేషన్ డీలర్లు కార్డు ఏ డిపోలో ఉందో చెప్పడానికి పౌరసరఫరాల వెబ్‌సైట్స్‌లో బెనిఫిషరీ డిటెయిల్స్ ఆర్‌సి డిటైయిల్స్‌కు వెళ్లి కార్డు నెంబరు ఎంటర్ చేసి ఒకే చేస్తే డేటా నాట్ ఫౌండ్ అని వస్తోంది. దీంతో కార్డుదారులకు సమాధానం చెప్పలేక డీలర్‌లు సతమతమవున్నారు. అధికారులు దీనికి పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉంది.

తహసీల్దార్ల కోసం తహతహ

(5వ పేజీ తరువాయి)

జిల్లాలో ఉన్న నూజివీడు ఆర్‌డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్థానంలో రెగ్యులర్ తహసీల్దార్ లేరు. మండవల్లి, కైకలూరు మండలాలకు కూడా రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. కృష్ణాజిల్లాలోని గుడ్లవల్లేరు, బంటుమిల్లి, పెడన, కృత్తివెన్ను మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో మూడు సెక్షన్లలో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు.

పదోన్నతులకు అడ్డంకి

తహసీల్దార్ల పదోన్నతులకు రెగ్యులర్ డీటీలు, 2018 ప్రొబెషనరీ డీటీల మధ్య తలెత్తిన సీనియారిటీ వివాదమే ప్రధాన అవరోధంగా ఉంది. సీనియారిటీపై ఉభయ పక్షాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. న్యాయస్థానం ఆ కేసుపై స్టే ఇచ్చింది. దీంతో అప్పటి నుంచి తహసీల్దార్ పదోన్నతులకు ఇబ్బందిగా మారింది. ఈ కేసు తేలితే తప్ప సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు.

ఏ పనికి ఎంత రేటో బోర్డు పెట్టండి

(5వ పేజీ తరువాయి)

53/5లో 75 సెంట్ల భూమిని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకుండా 2021 నుంచి తిప్పుతున్నారు. తమ వద్ద ఉన్న పూర్తి ఆధారాలు, పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. విచారణ, సర్వే చేసిన అనంతరమే రెవెన్యూ రికార్డుల్లో ఎక్కించాలని కోరుతూ భాస్కరరావుతో పాటు ఆయన భార్య నాంచారమ్మ, కుమారుడు రామకృష్ణ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ నాలుగేళ్లుగా తిరుగుతున్నారు. రేపు, మాపు అంటూ తహసీల్దార్ కార్యాలయ అధికారులు చెబుతున్నారు. గత మే నెలలో భూమి సర్వే చేసేందుకు చలానా కూడా కట్టామని వారు తెలిపారు. తమ భూములను సర్వే చేయాలని తహసీల్దార్, వీఆర్వో, సర్వేయర్‌కు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సమయంలో కలెక్టర్ లేకపోవడంతో అధికారులకు అర్జీ అందజేశారు. అనంతరం వారు కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ తమ పని చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటానంటూ రామకృష్ణ పురుగు మందు డబ్బాను చూపించారు.

డీసీపీవో నియమాకంపై విచారణ చేయాలి

డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీవో) నియామకం కోసం ఈ ఏడాది జులైలో ఇంటర్వ్యూలు నిర్వహించారని, ఈ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, విచారణ చేయాలని కోరుతూ సోమవారం మీకోసం కార్యక్రమంలో అధికారులకు, ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద మంత్రి కొల్లు రవీంద్రకు తాడికొండ సునీత అనే మహిళ వినతిపత్రం అందించింది. డీసీపీవో పోస్టులో నియమించే అధికారికి పీజీ విద్యార్హత ఉండాల్సి ఉండగా, డిగ్రీ అర్హత ఉన్నవారికి ఈ పోస్టును ఇచ్చారని వివరించింది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని కోరింది.

రెండు సామాజిక వర్గాల మధ్య

ఘర్షణకు దారితీసిన వినాయక నిమజ్జన వివాదం

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వినాయక నిమజ్జనం వేడుకల వద్ద వివాదం రెండు గ్రామాల నుంచి.. రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకొంటూ, తొడలు చరుచుకునే స్థాయికి చేరింది. శనివారం రాత్రి వడ్లమన్నాడు గ్రామంలో వినాయక నిమజ్జనం ఊరేగింపులో వడ్లమన్నాడు, కొండిపాలెం గ్రామాల యువతకు సినిమా పాటల వద్ద ప్రారంభమైన వివాదం కులాల మధ్య చిచ్చుకు దారితీసింది. పోలీసులు ఇరువర్గాలనూ చెదరగొట్టి పంపించివేశారు.కాగా ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఒక సినిమా నటుడిని కించపరిచే విధంగా ఫోన్‌లో మెసేజ్ పెట్టగా ఆదివారం రాత్రి మరో సామాజికవర్గానికి చెందిన నేత మరికొందరితో కలిసి వడ్లమన్నాడు సెంటర్లోకి వచ్చి ఎవడు వస్తాడో రండి.. అంటూ హంగామా సృష్టించాడు. జిల్లాస్థాయి పెద్దలకు ఫిర్యాదులు చేసుకొన్నారు. సోమవారం ఒక పార్టీకి చెందిన రాష్ట్ర నేత వద్దకు ఇరు వర్గాలు వెళ్లి తమ వాదనలు వినిపించారని సమాచారం. మరో సామాజికవర్గానికి చెందిన యువత సోమవారం రాత్రి ఒక దేవాలయంలో సమావేశమయ్యారు. అనంతరం వడ్లమన్నాడు సెంటర్లో ధర్నాకు దిగారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని, క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేస్తూ దాదాపు అర గంటకు పైగా ధర్నా చేశారు. గుడ్లవల్లేరు పోలీసులు రంగప్రవేశం చేసి స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు.



వడ్లమన్నాడులో సోమవారం రాత్రి ధర్నా నిర్వహిస్తున్న వడ్లమన్నాడుకు చెందిన ఒక సామాజికవర్గం

10 నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ(స్పోర్ట్స్)/మచిలీపట్నం టౌన్: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపికలు ప్రారంభమవుతాయని ఎన్టీఆర్ జిల్లా, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఎల్.దుర్గారావు, టి.శ్రీలత లు తెలిపారు. ఎంపికలు పటమటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని, 10వ తేదీ జూడో, సెపక్ తక్ర అండర్ 14,17 బాలబాలికలు, జిల్లా జట్ల ఎంపికలు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా 11న టెన్నిస్, టేబుల్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ అండర్ 14, 17 బాల బాలికల జిల్లా జట్లు ఎంపికలు ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే పాఠశాలల క్రీడాకారులు ఆయా తేదిల్లో ఉదయియం 9గంటలకు హాజరుకావాలన్నారు.

8రాము8 : పికిల్ బాల్ ఛాంపియన్ షిప్ విజేతలు రైల్వే అధికారులు

ఏపీ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో మెరిసిన రైల్వే అధికారులు



రైల్వేస్టేషన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఈనెల 6, 7 తేదీల్లో ప్యాడిల్ థియరీ, పికిల్, బ్రూవేదికల్లో జరిగిన 2వ ఆంధ్రప్రదేశ్ పికిలిబాల్ చాంపియన్‌షిప్-2025 అన్ని వయసుల క్రీడాకారులను ఆకర్షించింది. విజయవాడ రైల్వే డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (బ్రిడ్జ్ లైన్స్) పి.శ్రీనివాసరావు పురుషుల 50+సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్నారు. డివిజనల్ హాస్పటల్, విజయవాడ అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికాంత్ పురుషుల 50+డబుల్స్‌లో 4వ స్థానాన్ని సాధించారు. ఇద్దరు అధికారులు రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించారు.

విజయపథంలో..

(5వ పేజీ తరువాయి)

రూ.235 కోట్ల రిజర్వు స్థాయికి ఎదిగింది. దీంతో రెట్టించిన ఉత్సాహంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1,350 కోట్ల టర్నోవర్ సాధించాలని కృష్ణా మిల్క్ యూనియన్ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

మేలుజాతి పశువుల దిగుమతి వల్లే..

మేలుజాతి పశువులను దిగుమతి చేసుకుని పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా అత్యుత్తమ విజయాన్ని సాధించామని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. సోమవారం చిట్టినగర్ పాలఫ్యాక్టరీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి టర్నోవర్‌ను పాలకవర్గం ప్రకటించింది. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పాటు పడుతోందన్నారు. పాడి రైతులకు అత్యధిక పాల సేకరణ ధరతో పాటు ఏటా రూ.46 కోట్ల బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ సహకారంతో మేలుజాతి పెయ్యదూడల సెమన్ (వీర్యం) రూ.500 ఉండగా, ప్రభుత్వం రూ.350 సబ్సిడీ ఇవ్వగా, యూనియన్ రూ.100 భరించి రైతుకు రూ.50కే అందిస్తోందన్నారు. పాల ఉత్పత్తి పెంచేందుకు దాణాపై కిలోకు రూ.3 నష్టాన్ని యూనియన్ భరిస్తోందని చెప్పారు. ప్రభుత్వం సహకరిస్తే ప్రతి గ్రామంలో గోకుల హాస్టళ్లు పెట్టేందుకు యూనియన్ సిద్ధంగా ఉందన్నారు. నందిగామలోని మునగచర్లలో గోకుల హాస్టల్ ఏర్పాటు చేశామన్నారు. గేదెలు కొనేందుకు కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. రుణం చెల్లించిన వెంటనే దానిపై వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. క్షీర బంధు పథకంలో భాగంగా మరణించిన పాడి రైతు కుటుంబానికి రూ.50 వేల చొప్పున 2 వేల మందికి ఇచ్చామని చలసాని తెలిపారు. పాడి రైతుల ఇళ్లలో జరిగే వివాహ కార్యక్రమాలకు కల్యాణమస్తు పథకం కింద రూ.20 వేల విలువైన బంగారు నాణేలను మొత్తం 3,500 మందికి అందజేశామన్నారు. రైతులు వారి కుటుంబ ఆరోగ్యం కోసం హెల్త్‌కార్డులు అందజేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకు బాసటగా నిలిచి పాల పదార్థాలు, ఆర్గానిక్ పిండివంటలు వంటివి చేసుకునేలా చేయూత నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

పేరుకే రాష్ట్ర పండుగ.. నిధులివ్వరు నిండుగా..

(5వ పేజీ తరువాయి)

నిధుల కేటాయింపులు చేయలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దసరాను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటనలు చేసింది. శరన్నవరాత్రుల నిర్వహణకు ఒక్క రూపాయి కేటాయించలేదు. నాలుగేళ్ల క్రితం సీఎంగా ఉన్న జగన్ మూలానక్షత్రం రోజున పట్టువస్త్రాలు సమర్పించడానికి రావడానికి ముందు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో అలయ అభివృద్ధికి రూ.70 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇందులో కొంత మాత్రమే విడుదల చేసి మిగతా వదిలేసింది. అంతే తప్ప శరన్నవరాత్రుల నిర్వహణకు మాత్రం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులివ్వలేదు. శరన్నవరాత్రుల్లో విధుల నిర్వహణకు వివిధ ఆలయాల నుంచి అధికారులు, సిబ్బంది వస్తారు. వారు కాకుండా బందోబస్తు నిమిత్తం పోలీసులు, ప్రాథమిక వైద్యసేవలు నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వివిధ జిల్లాల నుంచి వస్తుంటారు. పారిశుధ్య నిర్వహణకు వీఎంసీ కార్మికులు, స్నానఘాట్ల వద్ద గస్తీకి ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బంది ఉంటారు. వీరందరికీ భోజన, వసతి సదుపాయాలను దేవస్థానం కల్పించాలి. అంత సామర్థ్యం దేవస్థానానికి లేదు. దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతున్నా దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇక్కడ ఎలాంటి వసతి సదుపాయం లేదు. దీంతో ఉత్సవాల్లో పాలుపంచుకున్న వివిధ శాఖలు తీసుకొచ్చే సిబ్బందికి ఆ శాఖాధికారులే భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. దీనికయ్యే ఖర్చును మాత్రం దేవస్థానం చెల్లించాలి.

ఏటా పెరుగుతున్న భారం

ఉత్సవాల నిర్వహణ భారం మొత్తం దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంపైనే పడుతోంది. ఏటా ఈ భారం పెరుగుతోంది. ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో మొత్తం నిధులను దేవస్థానం సమకూర్చుకోవాల్సి వస్తోంది. శరన్నవరాత్రులకు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ఖర్చును దేవస్థానమే సమకూర్చుకోవాలి. ఈ ఏడాదైనా ప్రభుత్వం రాష్ట్ర పండుగకు నిధులు కేటాయిస్తుందా లేదా అని దేవస్థాన వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

సమాజ సేవలో రోటరీ అగ్రస్థానం



గన్నవరం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందని పుణ్య చారిటీస్ కార్యదర్శి జాస్తి విజయ భూషణ్‌కుమార్ అన్నారు. గన్నవరం బాలోత్సవం ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర హాస్టల్‌కు మైక్‌ను, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెరుకూరి రామకృష్ణకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావుతో కలసి సోమవారం అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవీ రవిబాబు, కె.నాగరాజు, నర్రా సీతారామారావు, మరీదు వరప్రసాద్, గన్నె వెంకట్రావు, అనుమోలు వెంకటేశ్వరావు, కర్రా వరప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా యూరియా సరఫరా

గన్నవరం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని, కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బీబీగూడెం పీఏసీఎస్‌ను సోమవారం పరిశీలించారు. బోయపాటి మురళీకృష్ణతో మాట్లాడి యూరియా పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేసేం దుకు తగిన చర్యలు తీసుకున్నామని, ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. మరో రెండు రోజుల్లో అన్ని సొసైటీలకు యూరియా వస్తుం దన్నారు. తహసీల్దారు కేవీ శివయ్య, సీఈవో విజయలక్ష్మీ, ఏఏఏ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముస్తాబాద పీఏసీ ఎస్‌లో పార దర్శకంగా యూరియాను సరఫరా చేస్తున్నట్లు ఛైర్ పర్సన్ మేడేపల్లి రమా తెలిపారు. వచ్చిన 330 కట్టలు రైతుల అవసరం మేరకు సరఫరా చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి రెండు రోజుల్లో వచ్చే లోడులో అందజేస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్, డైరెక్టర్‌లు పల్లి కార్తిక్, షేక్ కరిముల్లా, వీఏఏలు మౌనిక, శివ కృష్ణ, రవికుమార్, సొసైటీ కార్యదర్శి రేష్మ, భార్గవి, వీఆర్వో నళిని కుమార్, సురేష్ పాల్గొన్నారు.



బీబీగూడెంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బోయపాటి మురళీకృష్ణతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్రం తనిఖీ

పెనమలూరు : సామాన్య ప్రజానీకానికి మెరుగైన వైద్యసేవలు అందించాలని, రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ వైద్య, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పెనమలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, రైతు సేవాకేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వ గది, మందుల విభాగాన్ని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. ఆరోగ్య కేంద్రానికి రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారు? ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని ఆరా తీశారు. రోజూ 100 నుంచి 150 మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని, సరాసరి నెలకు ఒక కాన్పు చొప్పున జరుగుతుందని వైద్యులు సాయిలలిత, రాజా తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గంగూరుకు చెందిన నలబల వెంకటేశ్వర్లుతో కలెక్టర్ ఆసుపత్రిలో వైద్య సేవల గురించి వాకబు చేశారు. అనంతరం తాడిగడపలోని రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. యూరియా సరఫరా, పంపిణీ రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ రైతులతో మాట్లాడారు. మొదట వరి పంటకు కావలసినంత యూరియా సరఫరా చేస్తామని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఇప్పటివరకు ఎన్ని టన్నుల యూరియా వచ్చింది, ఎంత పంపిణీ చేశారని ఏవో శైలజను కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చిన పది టన్నుల్లో ఐదు టన్నులు పంపిణీ చేశామని ఏవో తెలిపారు. ఐఎఫ్ఎస్‌లో ఎప్పటికప్పుడు యూరియా పంపిణీ, తాజా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అంబటి వెంకట్రావు, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్టు జిల్లా కోఆర్డినేటరు డాక్టర్ సతీష్‌కుమార్, తహసీల్దారు గోపాలకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

యూరియా కొరతపై ఆందోళన వద్దు

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : యూరియా కొరత వదంతులను నమ్మొద్దని మండల వ్యవసాయశాఖ అధికారి బి.రంగనాథ్‌బాబు అన్నారు. వేలేరు, రంగన్నగూడెం, తిప్పనగుంట, కానుమోలు,సిరివాడ తదితర పీఏసీఎస్‌ల్లో యూరియా పంపిణీని సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. బాపులపాడు మండల వ్యాప్తంగా గల 12 పీఏసీఎస్‌లలో 130 టన్నుల యూరియా రైతులకు సవ్యంగా పంపిణీ జరుగుతోందని వివరించారు. యూరియాపై ఆందోళన చెందవద్దని, అదనుకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై త్వరలోనే రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆయా పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ అవిర్నేని భవానిశంకర్, మాదాల శ్రీనివాసరావు, బేతా సుజాత, కలపాల నాని, సీఈఓలు, వీఏఏలు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో యూరియా

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : పొలాల్లో పనులు మానుకుని ఎరువుల కోసం రైతులు పీఏసీఎస్‌ల వద్ద బారులు తీరి ఇబ్బంది పడటం అమానుషమని సీపీఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరివాడలో యూరియా పంపిణీ తీరును సోమవారం ఆయన పరిశీలించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించలేకపోవడం వల్లే యూరియా కొరత ఏర్పడిందన్నారు. అదనుకు ఎరువు వేయకపోతే దిగుబడిపై ప్రభావం చూపుతుందని, రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని తదుపరి కోటా వేసే సమయానికి ఎరువులను అందుబాటులో ఉంచేలా కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

యూరియా కోసం రైతుల అగచాట్లు

ఉయ్యూరు : మండలపరిధి గ్రామాల్లో పీఏసీఎస్‌ల ద్వారా సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. పెదఓగిరాల, చిన ఓగిరాల, కడవకొల్లు వీరవల్లి మొఖాసా, సాయిపురం, బోళ్లపాడు పీఏసీఎస్‌లకు 74 మెట్రిక్ టన్నుల యూరియా రాగా ఎకరాకు అరకట్ట చొప్పున గరిష్టంగా 4 కట్టలు చొప్పున రైతులకు పంపిణీచేశారు. సొసైటీలకు యూ రియా వచ్చిందనన్న సమాచారంతో రైతులు ఉదయాన్నే అక్కడకు చేరుకుని క్యూలో నిలుచున్నారు. అధికారులు కూపన్లు ఇచ్చి నంబర్ల వారిగా పిలిచి యూరియ పంపిణీ చేశారు. క డవకొల్లులో మండల వ్యవసాయ అధికారి బి.నిస్సీగ్రేస్ పర్యవేక్షణలో రూర ల్ ఎస్సై సురేశ్‌బాబు సిబ్బందితో దగ్గర ఉండి పంపిణీజరిగేలా చూశారు.

యూరియా సక్రమంగా పంపిణీ చేయాలి

ఉంగుటూరు : పీఏసీఎస్‌ల్లో రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ యు.బంగార్రాజు సూచించారు. వెల్దిపాడు, ఎలుకపాడు, ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, పొణుకుమాడు, తేలప్రోలు, ఆత్కూరుల్లో పీఏసీఎస్ చైర్మన్లు, పోలీసు, వ్యవసాయ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది సోమవారం సుమారు 130 టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశారు. వెల్దిపాడు, ఉంగుటూరు, తేలప్రోలు, పెదావుటపల్లిలో యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించిన డీఎస్పీ రికార్డులు, బిల్లులు తనిఖీచేశారు. ఏవో గద్దె రమేష్, పీఏసీఎస్‌ఛైర్మన్లు నెక్కలపూడి వెంకటరాజ మన్నార్, ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఈడ్పుగంటి కృష్ణమూర్తి, సుంకర రాజేష్, సబ్బినేని తనూజ, ఆళ్ల బాజీ, అట్లూరి నాని, దేవినేని విజయకుమార్, దాసరి నాగేంద్ర, సొసైటీల సెక్రటరీలు, వీఏఏలు పాల్గొన్నారు.

హెచ్‌ఎం కుమార్‌బాబుకు ఘన సత్కారం



గన్నవరం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో వృత్తిలో రాణించిన వారికే అవార్డులు లభిస్తాయని వక్తలు పేర్కొన్నారు. ముస్తాబాద మెయిన్ ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం కె.కుమార్‌బాబు ఉత్తమ అవార్డు అందుకోగా పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు దుశ్శాలువ, పూలమాలలతో సోమవారం ఘనంగా సత్కరించారు. జిల్లాలో 23 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రాగా అందులో పాఠశాల హెచ్‌ఎం ఉండటం అభినందనీయమన్నారు. హెచ్‌ఎం కుమార్‌బాబు మాట్లాడుతూ అవార్డు రావటంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. తన 30 ఏళ్ల సర్వీస్‌లో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దానని చెప్పారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులను, పాఠశాలలను మరింతగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యసాగర్, డీపీఆర్‌టీయు నాయకులు బిఆర్ఎస్ నాయక్, ఉపాధ్యాయులు, పంకజ, గోరెటి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గోదావరి టాలెంట్ టెస్ట్‌లో ‘ఎంకె ఇంగ్లీషు మీడియం’విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : తెలుగు గోదావరి సంస్థ రాజమహేంద్రవరంలో నిర్వహించిన తెలుగు, హిందీ టాలెంట్ టెస్ట్‌లో ఎంకె ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. తెలుగు టాలెంట్ టెస్ట్‌కు 120 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో జి.ప్రవళిక, వి.లిఖితాహర్ష, ఎన్.సుహాని, వి.భవిష్య రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి బహుమతులు గెలుపొందారు. హిందీ టాలెంట్ టెస్ట్‌లో టి.అవినాశ్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగా సోమవారం పాఠశాలలో స్కూల్ డైరెకర్ ఎంకె బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు

రెచ్చగొట్టే సోషల్ మీడియా పోస్టులు పెట్టే వారిపై చర్యలు

ఉయ్యూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు, పుకార్లు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఉయ్యూరు సీఐ టీవీవీ రామారావు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భక్తుల ముసుగులో ఊరేగింపుల్లో పాల్గొని కులాలు, వర్గాల వారీగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్న కొంతమంది అసాంఘిక శక్తుల ఉచ్చులో పడి యువకులు జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. రెచ్చగొట్టేలా పోస్టులు వివిధ గ్రూపుల్లో సర్క్యులేట్ చేస్తూ, స్టేటస్‌లుగా పెడుతున్న వారిని సైబర్‌సెల్ టీమ్ గుర్తించి కఠిన చర్యలు తీ సుకుంటామని హెచ్చరించారు.

మనస్పర్ధలతో వ్యక్తి ఆత్మహత్య

పెనమలూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భార్యతో మనస్పర్ధలతో భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటనపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పెదపులిపాకకు చెందిన పెంజర్ల సురేష్ కుమార్(35) భార్య వాణితో గ్రామంలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్నాడు. కొన్ని రోజులుగా భార్యతో మనస్పర్ధలు రావడంతో ఆదివారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడు. పెనమలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

పెనమలూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటనపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. యనమలకుదురు ఇందిరానగర్-2 కట్టకు చెందిన జంపన లక్ష్మీనారాయణ (40) మచిలీపట్నంలో ఉంటున్నాడు. శనివారం శ్రీశైలంలో స్వామి దర్శనం చేసుకొని ఇందిరానగర్‌లోని ఇంటికి వచ్చాడు. కాల్వ కట్ట ప్రక్కనున్న గోడపై కూర్చుని ఉండగా కాలు జారి కాల్వలో పడిపోయాడు. గమనించిన తల్లి నాంచారమ్మ గట్టిగా కేకలు వేయగా స్థానికులు వెతుకుతూ పోలీసులకు సమాచారం అందించారు. కంకిపాడు లాకుల వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

22 నుంచి శివాలయంలో దేవీ నవరాత్రులు

హనుమాన్‌జంక్షన్,సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): బాపులపాడు భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 22 నుంచి శ్రీ దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గూడవల్లి చిన్నా సోమవారం ప్రకటనలో తెలిపారు. 22 నుంచి అక్టోబరు 2 వరకు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

దసరా ఉత్సవాలకు తుమ్మలపల్లి రూ. లక్ష విరాళం



మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ

కంకిపాడు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ రూ. లక్ష విరాళం అందించారు. స్థానిక శివాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం సమావేశం నిర్వహించారు. హరికృష్ణ మాట్లాడుతూ దసర ఉత్సవాల ఏర్పాట్లకు రూ. లక్ష విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలియజేశారు. దసర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని కోరారు. కూటమి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి రోజు అమ్మవారి అలంకరణ నుంచి అన్నదానం వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పులి శ్రీనివాసరావు, బోయిన నాగరాజు మాట్లాడుతూ శివాలయం ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా తనను నిర్ణయించటంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. దసర ఉత్సవాలు అత్యంత వైభంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొండా నాగేశ్వరరావు, చిట్టూరి నాగేశ్వరరావు, వణుకూరు విక్రం, సుంకర శివ, గుంటా గంగాధర్, పిచుక క్రాంతి, వీరంకి శ్యామ్, నాంచారయ్య, అన్నే రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతోనే నవసమాజ నిర్మాణం సాధ్యం

హనుమాన్‌జంక్షన్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నవసమాజ నిర్మాణం ఉపాధ్యాయుల వల్లే సాధ్యమని ఎస్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో ఎంఈఓ రాంబాలాసింగ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న బండ్లపల్లి నాగరాజును ఘనంగా సత్కరించి అభినందించారు. దాతల సహకారంతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు డిజిటల్ విధానం ద్వారా విద్యా బోధన చేసిన నాగరాజు కృషి అభినందనీయమన్నారు. అవార్డు గ్రహీత నాగరాజు మాట్లాడుతూ సింగన్నగూడెంలో సామాన్య రైతు కుటుంబం నుంచి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన తనకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతోనే అవార్డు వచ్చిందని, మరింత బాధ్యతగా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు పుసులూరి లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం జాస్మిన్, ధనలక్ష్మి, శివ నాగరాజు, విజయ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగరాజును సత్కరిస్తున్న ఎంఈవో రాంబాలాసింగ్, సర్పంచ్ కసుకుర్తి రంగామణి

తోపుడు బళ్లు పంపిణీ



పెనమలూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పెనమలూరు, గోసాలకు చెందిన నిరుపేదలు సగుర్తి కొండలరావు, షేక్ రంజాన్‌బీలకు యువనేత బోడె వెంకట్రామ్ సోమవారం తోపుడుబళ్లు అందజేశారు. పోరంకి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అనుమోలు ప్రభాకరరావు, సంగెపు రంగారావు పాల్గొన్నారు.

గ్రహణ శాంతి హోమం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచిమూత పడిన స్థానిక దేవాలయాలను సోమవారం తెరిచి సంప్రోక్షణ నిర్వహించారు. సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేకంగా ఆలయ అర్చకులు సీతారామాచార్యులు గ్రహణ శాంతి హోమం నిర్వహించారు. అనేక మంది భక్తులు శాంతి పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. అభయాంజనేయ స్వామి ఆలయం, శివాలయంలో కూడా సంప్రోక్షణ నిర్వహించారు.

రాజారావుకు ఘన నివాళి

ఉయ్యూరు, సెప్టెంబు 8 (ఆంధ్రజ్యోతి) : సినీ దర్శకుడు, నాటక రంగ ప్రముఖుడు, ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు గరికపాటి రాజారావు 62వ వర్ధంతిని సోమవారం స్థానిక శ్రామిక భవన్‌లో నిర్వహించారు. గరికపాటి చిత్రపటానికి రంగస్థల సీనియర్ కళాకారుడు వైవీ నాంచారయ్య నాయుడు పూలమాలవేసి నివా ళులర్పించారు. మద్రాసు సినీరంగ పరిశ్రమకు అనేకమంది నటులు, కళాకారులను ఆయన పరిచయం చేశారని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కె. కొండలబాబు గుర్తు చేశారు. వెంకటేశ్వరరావు, శివనాగేంద్రం, నెమ్మాది గోపాల్, వీరంకి చంద్రశేఖర్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొని రాజారావు చిత్రపటానికి నివాళులర్పించారు.



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజనాల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై లేబర్ కమిషనర్‌కు రాయబారం అందించే కార్యాచరణలో భాగంగా సోమవారం జంక్షన్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. సురేష్ మాట్లాడుతు కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం గద్దె ఎక్కి ఏడాదిన్నర అవుతున్నా, ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఇతర పథకాలకు మళ్లించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని అనేక పర్యాయాలు ప్రభుత్వాన్ని కోరినా స్పందించలేదన్నారు. ఈ నెల 15న జరగనున్న కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జంక్షన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు వడ్డి గిరిధర్, నాయకలు రాజులపాటి కొండలు, కిరణ్, పోలిమెట్ల ఏసేబు పాల్గొన్నారు.

మరియతల్లిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలి

గన్నవరం, సెప్టెంబరు 8 (ఆంధ్ర జ్యోతి): భక్తిశ్రద్ధలతో మరియతల్లిని ప్రార్థించాలని కొండపావులూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ తోకల సురేష్ అన్నారు. మండలంలోని చిక్కవరం తిరుకుటుంబ దేవాలయంలో మరియతల్లి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సమిష్టి దివ్య బలిపూజ జరిపారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ సురేష్ మాట్లాడుతూ లోకానికి ప్రభువైన యేసు క్రీస్తును అందించిన మరియమాత ధన్యురాలని పేర్కొన్నారు. పాపుల రక్షణ కోసం ఎన్నో శ్రమలను పడ్డారని తెలిపారు. కేక్ కట్ చేశారు. ఫాదర్ రత్నకిషోర్, సంఘ పెద్దలు, మరియదళం సభ్యులు పాల్గొన్నారు. పలు పోటీల్లో రాణించిన వారికి బహుమతులు అందజేశారు.



చిక్కవరంలో సమష్టి దివ్యబలిపూజ సమర్పిస్తున్న రెవరెండ్ ఫాదర్ సురేష్

ఫాతిమా మాత జనన మహోత్సవం

ఉంగుటూరు, సెప్టెంబరు 8 (ఆంధ్ర జ్యోతి) : పరిశుద్ధ ఫాతిమా (మరియ)మాత జనన మహోత్సవాలు పెదఅవుటపల్లిలోని బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో ఘనంగా జరిగాయి. గత రెండురోజులుగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.. సోమవారం దివ్యక్షేత్రం రెక్టర్ రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఆధ్వర్యంలో జానంపేట వియాన్ని కాలేజీ వికార్ ప్రొవిన్షియల్ రెక్టర్ గురుశ్రీ ప్రవీణ్ కుమార్ గోపు ప్రత్యేక దివ్యబలిపూజ సమర్పించారు. మరియమాత స్వరూపంతో కూడిన తేరును గ్రామపురవీధులలో ఆదివారం రాత్రి అంగరంగవైభవంగా ఊరేగించారు. జోసఫ్‌తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ.ఫాదర్ పాలడుగు జోసఫ్, రెవ.ఫాదర్ గోపు అభిలాష్, సహాయకగురువులు రెవ.ఫాదర్ గొన్నూరి ఏసుపాదం, రెవ.ఫాదర్ దిరిశం జయప్రసాద్, కన్యాస్త్రీలు, ఉపదేశులు, గుడిపెద్దలు, సంఘ పెద్దలు, మరియదళసభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు.



దివ్యపూజాబలిని సమర్పిస్తున్న ఫాదర్ ప్రవీణ్‌కుమార్

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-209500

WANTED

గుణదల పడవలరేవు సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పిచ్చమ్మతల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అర్చకులు కావలెను. ✆ 98858 20778

AJB -3

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డు, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి: ✆ 72888 85598

AJB-701

S/V - WANTED

★ Wanted Experienced Godown Incharge & Packing Boys for Medical Agencies. Srinivasa Drugs, Bhavanipuram, VJA. Ph: 9704071271

AJH-16041

VEHICLE FOR SALE

Tata Motors Finance used Vehicles Yard Auction at Vivek Stock yard, Prasadampadu, Vijayawada on 10/09/2025. Vehicles Details : Tata Ace / Echer / Intra V 30 / V50 / Lorry's For Details : Cell : 91336 04568, 98858 43173 bidkaro.netteam.

AJB -95

FLAT FOR SALE

N/E 3 B/R 45 లక్షలు, పటమట సెంటరు విజయవాడ 5 కబోర్డ్సు, 2 సర్వీసులు, 15 వేలు రెంటు, గ్రూపు హౌస్, 3వ ఫ్లోరు, బైకు పార్కింగ్, లిఫ్ట్ ప్రొవిజన్, ✆ 90639 33309

AJB -685

విజయవాడ సిటీ శ్యామ్‌నగర్ టికిల్ రోడ్డులోని స్మిత టవర్స్‌లో 3rd బ్లాకు, 2nd ఫ్లోర్ డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ (ఫ్లాట్ నెంబర్ : 324) అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9491472189.

AJG-239691

EDUCATION

ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678

AJB -93

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ॥ 290/-

కలర్ 30% EXTRA

1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

రహదారులు రక్తసిక్తం

● అతివేగంతో ఆరు నెలల్లో 589 ప్రమాదాలు ● 201 మంది మృతి, 512 మందికి గాయాలు

● జాతీయ రహదారులపై 268, రాష్ట్ర రహదారులపై 86, ఇతర రోడ్లపై 235 ప్రమాదాలు ● ద్విచక్ర వాహనాలే అధిక ప్రమాదాలకు కారణం

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ: మితిమీరిన వేగం ప్రాణాలను హరిస్తోంది. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, అంతర్గత రోడ్లపై నిర్దిష్టవేగానికి మించి ప్రయాణంతో ప్రమాదాలకు దారితీస్తోంది. ఎన్నో కుటుంబాలను దిక్కులేని వాళ్లను చేస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు జరిగిన ప్రమాదాల గణాంకాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. మలుపులు, రోడ్లు కూడళ్లు, బ్లాక్ స్పాట్‌లున్నాయని తెలిసీ అతివేగంతో వెళ్లడం వల్లే అత్యధిక ప్రమాదాలు జరిగినట్లు తాజా క్రైం లెక్కలు చెబుతున్నాయి. మద్యం మత్తులో వాహనం నడిపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపటంతో ఎలాంటి ప్రమాదాలు జరగలేదని పోలీసులు రికార్డుల్లో పేర్కొన్నారు.



రోజుకు ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

తాజా క్రైం నివేదిక ప్రకారం గడిచిన 180 రోజుల్లో 589 ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 195 ప్రమాదాలు అతి తీవ్రమైనవిగా పోలీసులు పరిగణించారు. 394 ప్రమాదాలు సాధారణ ప్రమాదాలుగా గుర్తించారు. ఈ ప్రమాదాల్లో 201 మంది ప్రాణాలు కోల్పోగా 170 మంది తీవ్ర గాయాల పాలై నేటికీ మంచానికే పరిమితమయ్యారు. 342 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. జాతీయ రహదారులపై 268 ప్రమాదాలు జరగ్గా 101 మంది మృతి చెందారు. రాష్ట్ర రహదారులపై జరిగిన 86 ప్రమాదాల్లో 37 మంది, ఇతర రోడ్లపై జరిగిన 235 ప్రమాదాల్లో 63 మంది మృతి చెందారు. ఎన్‌హెచ్-65పై అత్యధికంగా 150 ప్రమాదాలు జరిగి 60 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్‌హెచ్-16పై 66 (20 మంది మృతి), ఎన్‌హెచ్-30పై 46 (16 మంది మృతి), ఎన్‌హెచ్-216పై ఆరు (ఐదుగురు మృతి) ప్రమాదాలు జరిగాయి.

ద్విచక్రవాహన ప్రమాదాలే అధికం

నిర్లక్ష్యం, అతివేగంతో ప్రయాణించే ద్విచక్ర వాహనాల కారణంగా 199 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 81 మంది మృతి చెందగా, 150 మంది గాయాలపాలయ్యారు. కారు, జీప్, వ్యాన్ కారణంగా 145 ప్రమాదాలు జరిగి 33 మంది మృతి చెందారు. ట్రాక్టర్, లారీలు 97 ప్రమాదాలకు కారణమై 38 మందిని పొట్టనపెట్టుకున్నాయి. ఆటోలు 79 యాక్సిడెంట్‌లు చేసి 18 మందిని బలితీసుకున్నాయి. ఆర్టీసీ బస్సులు చేసిన 24 ప్రమాదాల్లో 10 మంది చనిపోయారు. ట్రక్ వాహనాలు చేసిన 18 ప్రమాదాల్లో 11 మంది మృతిచెందారు. ప్రైవేటు బస్సుల కారణంగా జరిగిన 11 ప్రమాదాల్లో ఒక్కరు మృతిచెందారు. భారీ వాహనాలు చేసిన రెండు ప్రమాదాల్లో ఒక్కరు, గుర్తు తెలియని వాహనాలు చేసిన 12 ప్రమాదాల్లో 8 మంది మృతి చెందారు. స్కూల్ బస్సులు చేసిన 2 ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల మధ్యలోనే అధికం

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల మధ్యలో 106 ప్రమాదాలు జరగ్గా, సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య 116 ప్రమాదాలు జరిగాయి. రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్యలో 82, అర్ధరాత్రి 12 నుంచి 3 గంటల వరకు 31, 3 నుంచి తెల్లవారుజామున 6 గంటల మధ్యలో 35, తెల్లవారుజామున 6 నుంచి ఉదయం 9 గంటల మధ్యలో 64, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో 80, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్యలో 75 ప్రమాదాలు జరిగాయి.

అర్జీల పరిష్కారానికి సమయం ఇవ్వండి: కలెక్టర్

విజయవాడ సిటీ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజలిచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు సమయాన్ని కేటాయించాలని అధికారులకు కలెక్టర్ డాక్టర్ జీ లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశపు హాలులో ప్రజల నుంచి ఆయన సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజల అర్జీలపై అధికారుల వివరణ తీసుకున్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో అర్జీలను నిర్దీత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియా, డీఆర్వో ఎం లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, హౌసింగ్ పీడీ రజనికుమారి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న అర్జీదారులు

119 అర్జీలు

బురదకయ్యగా ఉన్న తమ కళాశాల రోడ్డును అభివృద్ధి చేయాలని కోరుతూ కంచికచర్ల ఎస్‌వీఎస్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అలాగే తండ్రి, బాబాయి నుంచి తనను రక్షించాలని కోరుతూ విద్యాధరపురానికి చెందిన పాగోలు భార్గవ్‌రాజ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. దివ్యాంగులకు 5శాతం రాజకీయ కోటా ఇస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఏపీ వీరవసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన నేపథ్యంలో నష్టపోతున్న ఆటో, టాటా మ్యాజిక్, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రగతిశీల ఆటోకార్మిక సంఘం ప్రతినిధులు శ్రీను, నాని, రమేష్, అరుణోదయ శ్రీను, రామచంద్రరావు, ఇఫ్టూ నేతలు ఎం రామకృష్ణ వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు. ఇమామ్, మౌజిమ్‌కు గౌరవ వేతన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వైసీపీ మైనార్టీ విభాగం ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్సీ రుహుల్లా, వైసీపీ మైనార్టీ విభాగం ప్రతినిధులు హఫీజ్‌ఖాన్, ఖాదర్‌బాషా, మస్తాన్ పాల్గొన్నారు. అలాగే పోలీస్ శాఖకు 24, రెవెన్యూ శాఖకు 18, వీఎంసీకి 18, డీఆర్‌డీఏకు ఎనిమిది, విభిన్న ప్రతిభావంతుల శాఖకు ఏడు, పంచాయతీరాజ్‌కు ఏడు, విద్యాశాఖకు ఐదు, పౌరసరఫరాల శాఖకు నాలుగు, వైద్య శాఖకు మూడు, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్‌కు మూడు, డీసీవోకు రెండు, మార్కెటింగ్‌కు రెండు, సాంఘిక సంక్షేమ శాఖకు రెండు, సర్వేకు రెండు, రవాణా శాఖకు రెండు, వ్యవసాయం, విద్యుత్, ఏపీఐడీసీ, ఏపీఎస్‌ఆర్టీసీ, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్, కాలుష్య నియంత్రణ శాఖలకు ఒక్కోటి చొప్పున అర్జీలు వచ్చినట్టు కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు.



మాట్లాడుతున్న కృష్ణా వర్సిటీ ఉప కులపతి ఆచార్య రాంజీ

భారత్ శిక్షణకు ప్రపంచదేశాల ఆసక్తి

● కృష్ణా వర్సిటీ వీసీ ఆచార్య రాంజీ

● రాష్ట్రంలో తొలి అణు విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

మొగల్రాజపురం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అంతరిక్షం, రక్షణ రంగంలో దూసుకువెళుతున్న భారత్ నుంచి శిక్షణ తీసుకోవడానికి ప్రపంచదేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య కే రాంజీ అన్నారు. కళాశాల భౌతిక శాస్త్ర విభాగం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న అణు విజ్ఞానంపై నిర్వహిస్తున్న 5 రోజుల సైన్సు ఎగ్జిబిషన్ ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల ద్వారా ఏనాడో భారత్ తన వైజ్ఞానిక ప్రతిభను చాటుకుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ ఆహార, వైద్య రంగాల్లో విజ్ఞాన శాస్త్రం అనేక మార్పులు తెచ్చిందన్నారు. కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత్ ప్రసాద్ మాట్లాడుతూ 30వేల మంది విద్యార్థులతో 5వేల మంది బోధన, బోధనేతర సిబ్బందితో నడుస్తున్న సిద్ధార్థ స్వర్ణోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని విద్యార్థులు సందర్శించాలని సూచించారు. కళాశాల భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస కృష్ణ, ఐజీసీఏ రీసెర్చ్ సాంకేతిక, ప్రజాసమన్వయ విభాగం హెడ్ జలజామదన్‌మోహన్, సైంటిఫిక్ అఫీసర్ కే పార్థిపన్, అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, డీన్ రాజేష్ జంపాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వేదిక నేతలు

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో

సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయండి

● లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక

గాంధీనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డికి ఓటువేసి రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాలని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేతలు రాష్ట్రంలోని ఎంపీలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీ కాదని రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వేదిక నేతలు మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డి 5 దశాబ్దాలుగా న్యాయ సేవలందించారని, అనేక చరిత్రాత్మకమైన తీర్పులిచ్చారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయించి జైళ్లలో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార కూటమితో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా బీజేపీకి మద్దతు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు జల్లి విల్సన్, కేఎస్ లక్ష్మణరావు, న్యాయవాది అబ్దుల్ మతిన్, డీహెచ్‌పీఎస్ నేత బుట్టి రాయప్ప, సయ్యద్ అప్సర్, షేక్ బాజీ, హుస్సేనీబాబా పాల్గొన్నారు.



సే నో టూ ప్లాస్టిక్ అని ప్రింట్ చేసిన పేపర్ కవర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో

మానవ మనుగడే ప్రశ్నార్థకం: కలెక్టర్

కలెక్టరేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రశ్నార్థకం కానుందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్ఠంగా అమలు చేసి కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారి పీ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

వెయిటేజ్ మార్కులతో న్యాయం చేయండి

● నేతలు దేవేంద్రగౌడ్, నరసింహ నాయుడు డిమాండ్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ నియామకాల్లో ఈవెంట్స్‌లో వెయిటేజ్ మార్పులు కల్పించి ఉత్తమమైన వ్యాయామ ఉపాధ్యాయులను ప్రభుత్వ స్కూల్స్‌కు ఎంపిక చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నేతలు దేవేంద్రగౌడ్, నరసింహ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ధర్నాచౌక్‌లో వ్యాయామ ఉపాధ్యాయులు సోమవారం ధర్నా నిర్వహించారు. కోలాటం ఆడి వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫిజికల్ టెస్టుల అంశంపై ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో నకిలీ సర్టిఫికెట్ల అభ్యర్థులకు డీఎస్సీ నుంచి తొలగించాలన్నారు. డీఎస్సీ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులకు సంబంధించి 1:3 రేషియోలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవాలని, ఫైనల్ కీలో అభ్యంతరాలను సరిచేసి రిజల్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

11న జడ్పీ సమావేశం

మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఈనెల 11న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నట్టు జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని, ఉమ్మడి కృష్ణాజిల్లాలోని జడ్పీటీసీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి స్థాయి సమాచారంతో ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

జైలు వద్ద అలజడి జరగలేదు: అధికారులు

విజయవాడ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మద్యం కేసులో రిమాండ్ ఖైదీలుగా ఉంటూ బెయిల్ పొందిన మాజీ ఐఏఎస్ కే ధనంజయ్‌రెడ్డి, పీ కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప విడుదల సమయంలో ఎలాంటి హైడ్రామా జరగలేదని జైలు అధికారులు వివరణ ఇచ్చారు. దీనిపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

డెంగీ లక్షణాలతో

విద్యార్థిని మృతి..?

కార్డియాక్ అరెస్టు అంటున్న కార్పొరేట్ ఆసుపత్రి వర్గాలు



పామర్రు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జ్వరంతో బాధపడుతున్న 8వ తరగతి లావణ్యను జ్వరం నుంచి కాపాడుకునేందుకు తల్లిదండ్రులు చేసిన ప్రయత్నాలు ఫలించక అకాల మృతి చెందిన ఘటన పామర్రు మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ కార్మికులైన గుమ్మడి నిర్మల్‌రావు, నవ్య దంపతుల కుమార్తె లావణ్య (14) పామర్రులోని ఏఎన్‌ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 8వ తరగతి చదువుతోంది. 4 రోజుల కిందట జ్వరంతో బాధపడుతుండగా తల్లిదండ్రులు ఆ చిన్నారిని స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. జ్వరం తగ్గకపోవడంతో మరో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్సకు వెంటనే విజయవాడకు తీసుకెళ్లాలని తెలపడంతో వారు విజయవాడలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా ప్లేట్‌లెట్స్ పడిపోయి వైద్యానికి సహకరించక ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందినట్టు వెల్లడించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. జ్వరంలో ప్లేట్‌లెట్స్ పడిపోవడమంటే డెంగీ లక్షణాలై ఉంటాయని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. అయితే సదరు కార్పొరేట్ ఆసుపత్రి నగదు చెల్లించిన తర్వాతే మృతిచెందినట్టు తెలపడంపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క గ్రామాల్లో వైరల్ ఫీవర్లు అధికంగా ఉన్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ ఏదో నామమాత్రపు సర్వేలతో సరిపెడుతుందే తప్ప జ్వరాలపై స్పష్టమైన సమాచారాన్ని బహిర్గతం క్షేత్ర సాయిలో అందించడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. విద్యార్థి లావణ్య మృతికి సోమవారం ఎఎన్‌ఎం హైస్కూల్ ప్రిన్సిపాల్ అన్నపురెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది సంతాపం తెలియజేసి పాఠశాలకు సెలవు ప్రకటించారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజీ, అధికారులు

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి


● కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్వో కే చంద్రశేఖరరావు, కేఆర్‌ఆర్‌సీ ఎస్‌డీసీ శ్రీదేవి, మెప్మా పీడీ సాయిబాబు, డీఎస్పీ సీహెచ్ రాజాతో కలిపి ప్రజాసమస్యల పరిష్కార వేదిక మీకోసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 152 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28,572 అర్జీలందగా, 26,488 అర్జీలకు పరిష్కారం జరిగిందనీ, 283 అర్జీలు తిరిగి తెరిచారనీ, వాటిని కలుపుకుని ఇంకనూ 1801 అర్జీలు అపరిష్కృతంగా ఉన్నట్టు తెలిపారు. కొందరు జిల్లా అధికారులు ఇంకా 70 అర్జీలను చూడకపోవటం సరైంది కాదన్నారు. జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీపై వస్తున్న ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి వార్తాపత్రికలకు వివరణలు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్, డీపీవో అరుణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నటరాజు, పీఆర్ ఎస్‌ఈ రమణారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్ పద్మావతి, డీఎస్‌వో మోహన్‌బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ సిద్ధార్థకు

ప్రతిష్టాత్మక అవార్డులు

కానూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విజయవాడ కానూరులోని వీ ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన ఐదు అవార్డులు దక్కాయి. కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూకే) ప్రతిష్టాత్మకమైన ఐదు అవార్డులకు వీఆర్ సిద్ధార్థ వర్సిటీని ఎంపిక చేసింది. ఈనెల 6న జేఎన్‌టీయూకేలో జరిగిన వర్సిటీ ఫార్మేషన్ డే ఉత్సవాల సందర్భంగా వర్సిటీ అధికారులు అవార్డులను ప్రదానం చేశారు. వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్‌కు ఫ్యాకల్టీ రీసెర్చ్ ఇంపాక్ట్ అవార్డు దక్కింది. ఈ అవార్డును రత్నప్రసాద్ అందుకున్నారు. కళాశాల సీఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్ సీహెచ్ రూప స్టాన్‌ఫర్డ్ వర్సిటీ గ్లోబల్ సైంటిస్ట్ రికగ్నిషన్ కింద స్టాన్‌ఫర్డ్ జాబితా 2024లో ప్రపంచ టాప్ 2 శాతం సైంటిస్టుల జాబితాలో చోటు దక్కించుకున్నందుకు అవార్డును పొందారు. కళాశాల విద్యార్థిని నిహిత వేములపల్లి అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో రూ.52.6 లక్షల వార్షిక ప్యాకేజ్‌తో ప్లేస్‌మెంట్ సాధించినందుకు స్టూడెంట్ ప్లేస్‌మెంట్‌లో అత్యుత్తమ అవార్డును పొందారు. అలాగే 204 మంది పీహెచ్‌డీ హోల్డర్‌లుండగా, మొత్తం ఫ్యాకల్టీలో 61.4 శాతం కావడంతో అకడమిక్ స్ట్రెంగ్త్ అండ్ డాక్టరేట్ అవార్డును వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సాధించింది. అలాగే రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో అత్యుత్తమంగా ఉండి ఒక్కొక్కటి రూ.20 లక్షలకు పైగా విలువైన 8 ఆర్‌అండ్‌డీ ప్రాజెక్టులు కలిగి ఉండటంతో ఎక్స్‌లెన్స్ ఇన్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ అవార్డు కళాశాలకు లభించింది. సోమవారం కానూరులోని సిద్ధార్థ వర్సిటీలో వైస్ చాన్సలర్ పరుచూరి వెంకటేశ్వరరావు అవార్డులు సాధించిన వారిని అభినందించారు. మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.



సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రత్నప్రసాద్‌ను సత్కరించి అవార్డులను అందజేస్తున్న జేఎన్‌టీయూకే ప్రతినిధులు

పామర్రులో ప్రముఖ స్వీట్‌దుకాణం దగ్ధం

● రూ.30 లక్షల మేర ఆస్తి నష్టం

పామర్రు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 4 రోడ్ల కూడలిలో ప్రముఖ నాగేశ్వరరావు స్వీటు దుకాణం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సంభవించిన అగ్నిప్రమాదంలో దుకాణంలోని విలువైన వస్తు సామగ్రితో పాటుగా భవనం పూర్తిగా దెబ్బతింది. సోమవారం వేకువజామున 2-3 గంటల మధ్యలో జరిగిన ప్రమాదంలో ఒక్కసారిగా కట్టేసి ఉన్న దుకాణం నుంచి మంటలు భారీగా ఎగిసి పడడంతో స్థానికులు గుర్తించి, దుకాణ యజమాని, జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జీ తాడిశెట్టి నరేష్‌తోపాటు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎన్ రాంబాబు తన సిబ్బందితో మంటలు ఇతర దుకాణాలకు వ్యాప్తి చెందకుండా నిరోధించారు. అర్ధరాత్రి కావడంతో జనసంచారం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్టు భావిస్తున్నారు. రూ.5లక్షల నష్టంతోపాటు, పూర్తిగా దెబ్బతిన్న భవంతి విలువ దాదాపు రూ.25లక్షల పైనే ఉంటుందని అధికారులు నిర్ధారించారు. దీంతో 15 మంది కార్మికులు తమ రోజువారీ ఉపాధిని కోల్పోయారు. మంత్రి నాందెడ్ల మనోహర్, హైదరాబాద్‌లోని స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఇతర కూటమి శ్రేణులు దుకాణ యజమాని తాడిశెట్టి నరేష్‌ను ఫోన్‌లో వివరాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు. అలాగే జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, జనసేనకు చెందిన జిల్లా ఉపాధ్యక్షురాలు అంబటి రాజ్యలక్ష్మి, కాకి ఝాన్సీ, ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు, టీడీపీ నేతలు మండపాక శంకర్‌బాబు, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తాడిశెట్టి సాంబశివరావు, మధు, ఏఎంసీ చైర్మన్ జన్ను శోభన్‌బాబు, గుంప గంగాధర్ పరామర్శించారు.



ప్రమాద ఘటనను పరిశీలిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డిరామకృష్ణ

సొసైటీలను బలోపేతం చేయాలి

కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం ● చైర్‌పర్సన్‌లకు శిక్షణ తరగతులు

మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సొసైటీల ఆర్థికస్థాయిని మరింత బలోపేతం చేసి ప్రజల నమ్మకాన్ని పెంపొందించి ఇతర వ్యాపార మార్గాలవైపు దృష్టిసారించాలనీ, తద్వారా రైతులకు మరింత విస్తృత సేవలు చేయాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం సొసైటీ చైర్‌పర్సన్‌లకు దిశానిర్దేశం చేశారు. మచిలీపట్నం కేడీసీసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం పెడన, అవనిగడ్డ, మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని సొసైటీల చైర్‌పర్సన్‌లతో శిక్షణా తరగతులను నెట్టెం రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సొసైటీ చైర్‌పర్సన్లు గ్రామస్థులకు అవగాహన కల్పించి డిపాజిట్లు పెంచటం, కొత్త డిపాజిట్ స్కీములు ప్రవేశపెట్టి రైతులకు, మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక ప్రయోజనాలు అందించి సొసైటీల స్థాయిని పెంచాలన్నారు. రైతులు, గ్రామస్థులు, సభ్యుల నమ్మకంతో వ్యవహరించాలనీ, ఎంతో నమ్మకంతో రైతులు పెట్టుబడులు పెడుతున్నారనీ, ప్రతి రూపాయి డిపాజిట్‌కు సొసైటీ సంపూర్ణ భద్రత కల్పిస్తుందని స్పష్టంగా తెలిపారు. డిపాజిటర్ల ఆస్తిపట్ల ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. సొసైటీ అందిస్తున్న వడ్డీ రేట్లు రైతులకు, డిపాజిటర్లకు లాభదాయకంగా ఉండేలా నిర్ణయించబడ్డాయనీ, భవిష్యత్తులోనూ వడ్డీ చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కష్టార్జిత డబ్బును గౌరవంగా కాపాడుతామన్నారు. సొసైటీ చైర్‌పర్సన్‌లు అడిగిన ప్రతి ప్రశ్నకు చైర్మన్ నెట్టెం రఘురాం సమాధానాలిచ్చారు.



సొసైటీ చైర్‌పర్సన్‌లకు శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	135 , 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

మీకోసంలో ఐదు అర్జీలు

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి) : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ పాల్గొని ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కర వేదికలో మొత్తం 5 సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ జి.టి నాయుడు, మున్సిపల్ మేనేజర్ బి.నిర్మల కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి.యేసుబాబు, మెప్మా సీఎంఎం బసవేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలను వింటున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్



ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి) : గత రెండు రోజులుగా రక్షితతాగునీటి పథకం ప్రధాన నూతన పైపులు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో తాగునీటి సరఫరా నిలిపివేశారు. కాలనీలో తాగునీటిని ట్యాంకర్‌ల ద్వారా మాదాసు ప్రసాద్ సహకారంతో గ్రామ పంచాయతీ, టీడీపీ మండల అధ్యక్షుడు కొస రాజు బాపయ్యచౌదరిల పర్యవేక్షణలో రెండు ట్యాంకర్‌ల ద్వారా సరఫరా చేస్తున్నారు.



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన బొప్పన

విద్యార్థులకు నోటు పుస్తకాలు

గుడ్లవల్లేరు : పెంజెండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పెంజెండ్ర పీఏసీఎస్ చైర్మన్ బొప్పన శివప్రసాద్ రూ.8వేలు విలువ గల పుస్తకాలు, పెన్నులను అందజేశారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు రూ.8వేలు ఖర్చుతో స్వచ్ఛంద మినరల్ వాటర్ ఏర్పాటు నిమిత్తం విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మీ, పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు శిక్షణ నేడు

పమిడిముక్కల : మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సీతారామరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నిర్వహించే ఒక రోజు శిక్షణకు మండలపరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

కలుషిత నీరు తాగేదెలా..!

- కలుషిత నీటితో రోగాల బారిన ప్రజలు
- మరమ్మతులకు నోచుకోని ఫిల్టర్‌బెడ్‌లు
- పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - కూచిపూడి): తాగునీరు రంగు మారి మురికిగా వస్తున్నాయని కనీసం ఆ నీరు వాడుకోవటానికి కూడా పనికి రాకుండాపోయిందని చినముత్తేవి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా కుళాయిల నుంచి ఇదే నీరు వస్తుండటంతో గ్రామస్థులు మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఆశ్రయిస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని పర్యాయాలు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం కనిపించలేదని వారు వాపోతున్నారు. మంచినీటి అవసరాలు తీర్చేందుకు గ్రామంలో రెండు బోరువెల్ ఏర్పాటు చేయగా, ఒక బోరు వెల్ నీరు కలుషితం కావటంతో మిగిలిన ఒక్క బోర్‌వెల్ నుంచి నీటిని అందిస్తున్నారు. ప్రతిరోజూ ఏలూరు నుంచి కృష్ణా వాటర్ పైపులైన్ ద్వారా అందిస్తున్నప్పటికీ ఆ నీరు కలుషితమై రంగు మారి బురదనీళ్లుగా వస్తున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ నీరు తాగటం వల్ల అంటురోగాలు ప్రబలి అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. మూడు దశాబ్దాల క్రితం గ్రామంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలమై పెచ్చులూడి కూలటానికి సిద్ధంగా ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మినరల్ వాటర్ కొనుక్కోవాల్సి వస్తుంది



ఏడాది నుంచి తాగునీరు మురికిగా వస్తున్నాయి. తాగటానికి కూచిపూడి నుంచి మినరల్ వాటర్ కొనుగోలు చేయాల్సి వస్తుంది. పంచాయతీ పైపులైన్ ద్వారా వచ్చే నీరు, ఏలూరు నుంచి వచ్చే నీరు రెండు కలుషితమై బురదలుగా వస్తున్నాయి. ఇంటిలో వాడుకోవటానికి సైతం పని చేయటం లేదు.

రంగాదేవి, గృహిణి



రంగుమారిన తాగునీరు



శిథిలమై పెచ్చులూడిన వాటర్ ట్యాంక్ లోపలిభాగం

తాగునీరందించేందుకు కృషి చేస్తా

ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఏలూరు నుంచి వచ్చే తాగునీరు కలుషితమై బురదలుగా వస్తున్నాయి. గ్రామంలో రెండు బోర్ వెల్ ఉండగా, ఒకటి పూర్తిగా పాడైపోయి నీరు కలుషితమైంది. ఆ బోరు నీటిని వాడొద్దని పంచాయతీ వారికి తెలియజేశాను. నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ వెల్‌కు ఎయిర్ వాల్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

ప్రసాద్ , ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ



కూచిపూడిలో ఎరువులు కొనుగోలు చేసేందుకు తరలివచ్చిన రైతులు

రైతులకు యూరియా పంపిణీ

కూచిపూడి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాల ద్వారా సోమవారం రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారుల సమక్షంలో 64 టన్నుల యూరియా పంపిణీ చేశారు. యూరియా కొనుగోలు చేసేందుకు ఎరువుల దుకాణాలకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కోసూరులో 15 టన్నులు, కూచిపూడిలో 28, పెదపూడిలో 7, నిడుమోలులో 14 టన్నులు పంపిణీ జరిగింది. ఏవో సురేష్‌బాబు నాయక్ ఎరువుల పంపిణీని పర్యవేక్షించారు.

ఘనంగా అక్షరాస్యతా దినోత్సవం

గుడివాడ రూరల్: స్థానిక చౌటపల్లి గ్రంథాలయంలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రత్నబోస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చౌటపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

● వై.కల్యాణ చక్రవర్తి

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో రోటరీ ముందుంటుందన్నారు. ముఖ్యంగా పల్స్‌పోలియో కార్యక్రమం చేపట్టారన్నారు. సంవత్సారంతంతో అధిక సంఖ్యలో అవార్డులు పొందడం గుడివాడ రోటరీ క్లబ్ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రమణమూర్తి, అధ్యక్షకార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, జి.కిరణ్‌బాబు, పూర్వ అసిస్టెంట్ గవర్నర్‌లు వి.రామకృష్ణ, బి.శంకరరావు, పూర్వ అధ్యక్షుడు ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, వి.రామకృష్ణ, కౌన్సెలర్ డాక్టర్ పి.విశ్వేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వై.కల్యాణ చక్రవర్తి

కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

● రేపాని కొండ

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని నీలామహల్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్న సంక్షేమ బోర్డును పునః ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఈ నెల 15వ తేదీన విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయంలో వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు మండల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఓలేటి సీతారామయయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు బండి శ్రీను, మూడెడ్ల నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

చోరగుడి ఆలయాల్లో చోరీ

పమిడిముక్కల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చోరగుడి రాజరాజనరేంద్రస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల తలుపుల తాళాలు పగులగొట్టి అమ్మవారి బంగారు గొలుసులు తీసుకు పోయారు. ఆదివారం రాత్రి రెండు ఆలయాల తలుపుల తాళాలు పగులగొట్టి రాజరాజ నరేంద్రస్వామి ఆలయప్రాంగణంలో ఉన్న పార్వతీదేవి ఆలయంలో అమ్మవారి మంగళసూత్రాలు, వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాల సూత్రాలు చోరీకి గురయ్యాయి. వీటి బరువు సుమారు 8 గ్రాముల వరకు ఉంటుందని పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను తెలిపారు. ఇన్‌చార్జ్ సీఐ శుభకర్, సంఘటనా స్థలాలను సోమవారం పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఘటనా స్థలం వద్ద గల వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.



చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ సీఐ శుభకర్, ఎస్సై బి.శ్రీను

ఘనంగా పిన్నమనేని కోటేశ్వరరావు జయంతి

నందివాడ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, రాజకీయ ఉద్దండుడు పిన్నమనేని కోటేశ్వరరావు 97వ జయంతి వేడుకలను అనమనపూడిలో పొట్లూరి కృష్ణా కిషోర్ ఆధ్వర్యంలో రుద్రపాక నైనవరపు కృష్ణారావు పాలడుగు నానారావు, నాగభూషణం, ధర్మపాల్, జాస్తి సాంబశివరావుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలుకొండలో పిన్నమనేని జయంతి వేడుకలలో కోటేశ్వరరావు కుమారులు పిన్నమనేని వీరయ్య చౌదరి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మనమడు పిన్నమనేని పూర్ణ వీరయ్య చౌదరి (గుడివాడ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్) ముఖ్యఅతిథులుగా పాల్గొని పిన్నమనేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కేక్ కట్ చేసి గ్రామస్థులకు పంచిపెట్టారు. పోలుకొండలో చింతా వెంకయ్య, తమ్మారెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న స్థానిక టీడీపీ నేతలు

శ్మశానవాటిక దారి ఏర్పాటుకు కృషి

పెద పారుపూడి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : భూసేకరణలో భాగంగా శ్మశాన వాటిక దారికి సంబంధించి రైతులతో మాట్లాడి దారి ఏర్పాటుకు కృషి చేస్తానని తహసీల్దార్ శ్రీను నాయక్ పేర్కొన్నారు. వెంట్రప్రగడలో శ్మశాన వాటిక దారిని సోమవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక ఇబ్బంది పడుతున్నారని , త్వరలోనే శ్మశాన వాటికకు దారిని ఏర్పాటు చేయిస్తానన్నారు. వీఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.



శ్మశానవాటికకు వెళ్లేందుకు దారిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీను నాయక్

అన్నసమారాధన

నందివాడ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పోలుకొండ సెంటర్‌లో కమిటీ సభ్యులు దుర్గా లోకేశ్, బీష్మ కుమార్, రవితేజ, మణికంఠ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా తొమ్మిది రోజులు గణేశునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సుమారు 2 వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలుకొండ గ్రామస్థులే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పార్కింగ్ ఫీజు వసూలు .. వాహనాలకు రక్షణ కరువు

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి) : గుడివాడ రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ పేరుతో వాహనదారుల నుంచి పార్కింగ్ ఫీజును ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కానీ వాహనాలకు ఎటువంటి రక్షణ ఏర్పాటు చేయలేదు. ప్రతి 8గంటలకు పార్కింగ్ ఫీజు రూ.10 ఉండగా, వాహనాలను బట్టి నిర్థిష్ట మొత్తాన్ని లెక్కకట్ట మరీ వసూలు చేస్తారు. కనీసం వాహనాలకు రక్షణ కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ద్విచక్రవాహనాలు మగ్గుతుంటాయి. ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలంలో గతంలో ఉన్న పరదా చిరిగిపోవడంతో మళ్లీ పరదా ఏర్పాటు చేయలేదు. ఎవరైన ఈ విషయంపై నిలదీస్తే సరైన సమాధానం చెప్పక పోగా, దౌర్జన్యానికి దిగుతున్నారు.

మండల సమావేశం నేడు

గుడివాడ రూరల్ : గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో 9వ తేదీ ఉదయం 10 గంటలకు పంచాయతీరాజ్ వ్యవస్థపై ఎంపిపి గద్దె పుష్పరాణి ఆధ్వర్యంలో సమావేశం ఉంటుందని ఎంపీడీవో డి.వై.విష్ణుప్రసాద్ సోమవారం తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు అందరూ హాజరుకావాలని పేర్కొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● మహిళా సంరక్షణ కార్యదర్శి ఉదయలక్ష్మి

పామర్రు, సెప్టెంబరు8(ఆంధ్రజ్యోతి): మహిళలు పనిచేసే కార్యాలయాల్లో, ఇతర సంస్థల్లో లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని గ్రహిస్తే తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చనని మహిళా సంరక్షణ కార్యదర్శి కే. ఉదయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని కురుమద్దాలి స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రంలో సోమవారం పామర్రు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళల లైంగిక వేధింపుల చట్టం 2013పై అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్వాడీల సూపర్‌వైజర్ విజయకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలను నిరోధించేందుకు అమలు జరుగుతున్న చట్టాలను ఆమె వివరించారు. అదే విధంగా ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ అనేక చట్టాలను అమలు చేస్తోందన్నారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువవుతున్న దృష్ట్యా సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కురుమద్దాలి అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి,ఏఎన్ఎం శ్రీదేవి, గ్రామ సచివాలయ ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.

పెదపారుపూడి: మహిళలకు, బాలికలకు అవసరమైన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెదపారుపూడి ఎంపీడీవో విమాదేవి తెలిపారు. సోమవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో స్త్రీ ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో మహిళల రక్షణ కోసం ఉన్న మండల స్థాయి అధికారుల కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ సున్నితత్వం, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, పని ప్రదేశాలలో మహిళా రక్షణ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉన్నత విద్య, వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధిల ద్వారా మహిళా సాధికారిత సాధనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీను నాయక్, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, ఎంఈవో బొడ్డు శ్రీనివాస్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అరుణ కుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షెహనాజ్, సీనియర్ అసిస్టెంట్ షేక్ మెహరున్నీసా బేగం, వ్యవసాయాధికారి త్రినాథ అంజనేయరావు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఉదయలక్ష్మి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

గుడివాడ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కిరణ్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం జరిగింది. వచ్చిన అంశాన్ని శాఖల వారీగా ఆయా అధికారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పామర్తి 103వ జయంతి

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): నిద్రపోతూ కనేది కల, కళ్లతో అభినయించేది కళ అటువంటి కళారంగం ద్వారా దేశసేవ ప్రధానంగా జాతీయ ఉద్యమాలకు తోడ్పడి, ఎంతోమందికి కళారంగంలో జీవితాన్ని ప్రసాదించిన మహానుభావుడు పామర్తి సుబ్బారావు అని ప్రభాకర నాట్యమండలి కార్యదర్శి మట్టా రాజా, ప్రముఖ రేడియో కళాకారులు మాడుగుల రామకృష్ణలు తెలిపారు. సోమవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక సంఘం కళామందిరంలో ప్రభాకర నాట్యమండలి ఆధ్వర్యంలో పామర్తి సుబ్బారావు 103వ జయంతి వేడుకల్లో భాగంగా పామర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

గరికపాటి 62వ వర్ధంతి

గుడివాడ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎందరో రంగస్థల, సినీ కళాకారులను దేశానికి అందించిన ఆంధ్ర ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావు ధన్యజీవి అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం స్థానిక సుందరయ్యభవన్‌లో సాహితీ స్రవంతి అధ్యక్షుడు లంకా సురేంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ గరికిపాటి 62వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి కోశాధికారి యలమర్తి కోటేశ్వరరావు, నటులు అవిర్నేని వెంకటేశ్వరరావు, వల్లభాపురపు కృష్ణకిషోర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి, ఐద్వా కార్యదర్శి పి.రజని, నాయకులు కొమ్ముల సురేష్, గానుగుల త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-209500

FLAT FOR SALE

» N/E 3 B/R 45 లక్షలు, పటమట సెంటరు విజయవాడ 5 కబోర్డ్సు, 2 సర్వీసులు, 15 వేలు రెంటు, గ్రూపు హౌస్, 3వ ఫ్లోరు, బైకు పార్కింగ్, లిఫ్ట్ ప్రొవిజన్, ✆ 90639 33309

AJB -685

WANTED

» గుణదల పడవలరేవు సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పిచ్చమ్మతల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అర్చకులు కావలెను. ✆ 98858 20778

AJB -3

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్టు 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678

AJB -93

S/V - WANTED

★ Wanted Experienced Godown Incharge & Packing Boys for Medical Agencies. Srinivasa Drugs, Bhavanipuram, VJA. Ph: 9704071271

AJH-16041

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

VEHICLE FOR SALE

» Tata Motors Finance used Vehicles Yard Auction at Vivek Stock yard, Prasadampadu, Vijayawada on 10/09/2025. Vehicles Details : Tata Ace / Eicher / Intra V 30 / V50 / Lorry's For Details : Cell : 91336 04568, 98858 43173 bidkaro.net TEAM.

AJB -95

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

GST 5%

రూ. 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, కైకలూరు : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

స్వదేశాగమన శుభాకాంక్షలు





కంబర్లాండ్ యూనివర్శిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా అందుకుంటూ...



కంబర్లాండ్ యూనివర్శిటీ ప్రొఫెసర్‌లతో గోళ్ల శ్రీ వాత్సవ్ కృష్ణ

Cumberland UNIVERSITY Tennessee, USA నుండి

Engineering / Industrial Management

చదువును దిగ్విజయంగా పూర్తి చేసి గ్రాడ్యుయేషన్ పట్టా పొంది అమెరికా నుండి నేడు స్వదేశానికి విచ్చేయుచున్న

గోళ్ళ శ్రీ వాత్సవ్ కృష్ణ కి

స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. నీ పై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనసారా కోరుకుంటూ...

తాతయ్య - నాన్నమ్మ : గోళ్ళ వీర రాజు - లక్ష్మీ తులసి

నాన్న - అమ్మ : గోళ్ళ మోహన కృష్ణ - నాగలక్ష్మీ

బాబాయి - పిన్ని : గోళ్ళ రమేష్ కృష్ణ - శ్రీవిద్య

మావయ్య - అత్త : దేవనబోయిన వెంకటరత్నం - వింధ్య

చెల్లి : గోళ్ళ వీక్షణ

తమ్ముడు : గోళ్ళ గణిత్ కృష్ణ

ముద్దుల బావమరిది : దేవనబోయిన క్రిషీవ్

మచిలీపట్నం

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

సీబీసీఎన్‌సీ ఆస్తుల కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో సీబీసీఎన్‌సీ ఎయిడెడ్ పాఠశాల ఆస్తుల కబ్జాపై సోమవారం కలెక్టర్ బాలాజీకి సీబీసీఎన్‌సీ ఉయ్యూరు ఈస్ట్‌ఫీల్డ్ కౌన్సిల్ సభ్యుడు ఏ. విలియం ఫిర్యాదు చేశారు. సీబీసీఎన్‌సీ పాఠశాలకు చెందిన స్థలాన్ని కోరం లేకుండా పంచాయతీ అధికారులు తీర్మానం చేసి కబ్జా చేస్తున్నారన్నారు ఇప్పటికే ఎస్సీ కాలనీలో 15 సెంట్లకు పైగా స్థలంలో కమ్యూనిటీ హాలు ఉందని, అది నిరుపయోగంగా ఉందని, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు నెపంతో స్కూల్ స్థలాన్ని కబ్జా చేసే అవకాశం ఉందన్నారు. గంగానమ్మ గుడి సెంటర్‌లోని సిబ్బంది క్వార్టర్స్‌ను అరాచక శక్తులు ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశారని, దీనిపై కూచిపూడి తహసీల్దార్, ఎస్సైకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ విధమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



జీవరత్నానికి చెక్కు అందజేస్తున్న గంగాధరరావు

● ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం క్రైమ్ సెప్టెంబరు 08 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటి వరకు డిజిటల్ అరెస్టు, పొరపాటున మీ అకౌంట్‌లో డబ్బులు క్రెడిట్ అయ్యాయని సైబర్ నేరగాళ్లు అకౌంట్‌ను హ్యాక్‌చేసి ఖాతాలో ఉన్న సొమ్మును కొల్లగొట్టేవారని అన్నారు. ఇప్పుడు కొంత మొత్తం డబ్బును ఎరగా చూపి మీ పేరు మీద బ్యాంక్ అకౌంట్ తెరిపించి, ఖాతాకు సంబంధిచిన ఏటీఎం కార్డు, పాస్ బుక్‌లను తీసుకుంటున్నారని తెలిపారు. ఇలా తెరిచిన అకౌంట్‌లను సైబర్ నేరాలకు వాడుకుంటున్నారని వివరించారు. ఇలాంటి వారికి సహకరిస్తే మీ ప్రమేయం లేకపోయినా మీ పేరు మీద నేరాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎవరికైనా ఇటువంటి అనుమానాస్పద పరిస్థితుల ఎదురైతే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గాని, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు.

హోంగార్డుకు అభినందన

పదవీ విరమణ చెందినప్పటికీ సిబ్బంది పోలీసు కుటుంబంలో భాగస్వాములేనని ఎస్పీ ఆర్. గంగాధరరావు స్పష్టం అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీర్ఘకాలం పాటు హోంగార్డుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చెందిన జీవరత్నానికి సోమవారం ఆయన అభినందించారు. ఒకరోజు వేతన చెక్కును జీవరత్నానికి ఆయన అందజేశారు. 1984వ సంవత్సరం నుంచి జీవరత్నం హోంగార్డుగా విధులు నిర్వహించారన్నారు. విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా తనను కలవ వచ్చని ఆయన భరోసా ఇచ్చారు.

అన్నదాత పోరుకు అనుమతి లేదు : డీఎస్పీ

మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని డీఎస్పీ సిహెచ్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. సెక్షన్ 30 అమలులో ఉన్న నేపథ్యంలో ఎటువంటి నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు ఉండవన్నారు. అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెడ్‌క్రాస్ వార్షిక సమావేశం అక్టోబరు 4న

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశం అక్టోబరు 4న ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో జరుగుతుందని రెడ్‌క్రాస్ కార్యదర్శి శంకరనాథ్ తెలిపారు. కలెక్టర్ బాలాజీ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్యాట్రన్స్, వైస్ ప్యాట్రన్స్ జీవిత సభ్యులు హాజరు కావాల్సిందిగా కోరారు.



చల్లపల్లి తహసీల్దార్ వనజాక్షికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు



యండకుదురులో యూరియా పంపిణీ ప్రక్రియ పరిశీలిస్తున్న ఏడీఏ శ్యామల

రైతులకు సరిపడా యూరియా అందించాలి

చల్లపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ), రైతుసంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షికి వినతిపత్రం అందజేశారు. సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ, యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి యూరియా కట్ట అందించటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అన్ని సొసైటీల ద్వారా రైతుకు అవసరమైన మేర యూరియా అందించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గుత్తికొండ రామారావు, రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వేమూరి రత్నగిరిరావు, రైతు నాయకులు మల్లుపెద్ది బోసు, మాలెంపాటి కోటేశ్వరరావు, దాసరి గోపాల కృష్ణ, సీపీఐ నేతలు నక్కా శ్రీనివాసరావు, కొడాలి నాగమల్లి, వెంకటేశ్వరరావు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, మండల పరిధిలోని పురిటిగడ్డ, వక్కలగడ్డ సొసైటీల పరిధిలోని రైతులకు సోమవారం యూరియాను పంపిణీ చేశారు. పురిటిగడ్డ సొసైటీకి 14.828 టన్నుల (333 బస్తాలు) యూరియా రాగా ఉదయం పంపిణీ చేపట్టారు. వక్కలగడ్డకు 20.025 టన్నుల యూరియా (445 బస్తాలు)రాగా మధ్యాహ్నం నుంచి పంపిణీ చేపట్టారు. గతంలో తీసుకోని పెద్దరైతులుంటే వారికి నాలుగు బస్తాలు సైతం పంపిణీ చేశారు. ఏవో కె.మురళీకృష్ణ పర్యవేక్షణలో మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, సీఈవో కంఠంనేని నాగేశ్వరరావు పంపిణీ ప్రారంభించారు. కొందరు పెద్దరైతులు యూరియా అరకొర పంపిణీపై అసంతృప్తి వ్యక్తం చేశారు.వక్కలగడ్డలో సొసైటీ ఛైర్‌పర్సన్ మల్లుపెద్ది దుర్గామహేష్(నాని), ఏవో మురళీకృష్ణలు యూరియా పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో పుట్టి వెంకటేష్‌బాబు, టీడీపీ నేతలు పరిశె మౌళి, పోతుమర్తి శ్రీధర్, పాలడుగు విచ్చేశ్వరరావు, కుంపటి కృపారావు, మట్టా వంశీ తదితరులు పాల్గొన్నారు.చల్లపల్లి ఎస్సై పిఎస్‌వి.



చిలకలపూడి పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లో బందోబస్తు చేపట్టారు. వక్కలగడ్డలో యూరియా పంపిణీని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.శ్యామల పరిశీలించారు. **ఘంటసాల :** మండలంలో గత మూడు రోజుల్లో 160 టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు మొవ్వ ఏడీఏ ఎస్.శ్యామల తెలిపారు. యండకుదురు సచివాలయంలో యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. సోమవారం కొత్తపల్లి పీఏసీఎస్‌లో 10.12 టన్నులు, లంకపల్లి పీఏసీఎస్ పరిధిలో 25 టన్నులు, కొడాలి పీఏసీఎస్ పరిధిలో 20 టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. మల్లంపల్లి, దేవరకోట గ్రామాల రైతులకు రైతు సేవా కేంద్రాలు, ఘంటసాలలోని ఫెర్టిలైజర్ షాపు ద్వారా అందించటం జరిగిందని తెలిపారు. చినకళ్లేపల్లి, వేములపల్లి, తెలుగురావుపాలెం రైతాంగానికి కొడాలి రైతు సేవా కేంద్రం, కొడాలిలో ఫెర్టిలైజర్ షాపు ద్వారా యూరియా పంపిణీ చేశామన్నారు. **మచిలీపట్నం టౌన్ :** చిలకలపూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్ద సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు క్యూలో నిలబడి యూరియా తీసుకున్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మేకా గంగాధరరావు, టీడీపీ రూరల్ పార్టీ కార్యదర్శి కాటం మధు తదితరులు పాల్గొన్నారు.

మహాజనసభ మీటింగ్ నోటీసు

బంటుమిల్లి పంచాయితీరాజ్ స్కూల్ టీచర్స్ & ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, హెచ్ నెం. 450 బంటుమిల్లి

ది. 29-09-2025, సోమవారం మహాజనసభ బంటుమిల్లి టీచర్స్ సొసైటీ బిల్డింగ్ నందు (ఎంఆర్‌ఓ ఆఫీస్ ప్రక్కన) సాయంత్రం గం. 4-30 ని.ల నుండి గం. 6-30 ని.ల వరకు జరుగును. కావున బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాలలో గల సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

ప్రెసిడెంట్ : ఎం.డి. షౌకత్ హుసైన్
మరియు పాలకవర్గం. సెల్ : 98662 44378



పేద విద్యార్థులకు సాయం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు ఇంటి వద్ద సోమవారం పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల చైతన్యగణపతి విద్యార్థులకు ఫీజులు చెల్లించారు. టీడీపీ నాయకుడు యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



కాల్వలో గుర్తుతెలియని మృతదేహం

నాగాయలంక, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సౌత్ చానల్‌లో టి.కొత్తపాలెం గ్రామం వద్ద గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని సోమవారం ఇరిగేషన్ సిబ్బంది గుర్తించారు. మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వ్యక్తులు నాగాయలంక పోలీస్ స్టేషన్ సెల్ నెం. 9440796469, కోడూరు పోలీస్ స్టేషన్ సెల్ నెం. 9440796468, అవనిగడ్డ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సెల్ నెం. 9440796466కు సమాచారం అందించాలని ఎస్సై చాణిక్య కోరారు.

అగ్నిబాధిత కుటుంబానికి సాయం

పెడన, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : అగ్నిప్రమాద బాధితుల పట్ల లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఔదార్యం ప్రదర్శించింది. పెడన 22వ వార్డులో అగ్ని బాధిత తాడిశెట్టి సత్యనారాయణకు సోమవారం రూ. 3వేల నగదు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసరాలు అందజేసింది. ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, సభ్యులు మాదిరెడ్డి అంజిబాబు, మల్లంపల్లి వీరవెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

బీసీ సంఘం అధ్యక్షుడిగా వీరంకి శ్రీనివాసరావు

పెడన, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంక్షేమ సంఘం పెడన నియోజకవర్గ అధ్యక్షుడిగా కట్లపల్లికి చెందిన వీరంకి శ్రీనివాసరావు నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాసరావును సంఘం జిల్లా అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జునరావు, రాష్ట్ర కార్యదర్శి కాలెపు సూరిబాబు అభినందించారు.

చంద్రగ్రహ దోష నివారణ పూజలు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చంద్రగ్రహ దోష నివారణకు సోమవారం బందరు మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. కానూరు గ్రామంలోని శివాలయంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ ప్రత్యేక పూజలు జరిపారు.



మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన హసీంబేగ్‌ను సత్కరిస్తున్న ముస్లిం నేతలు

హసీంబేగ్‌కు ఘన సత్కారం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ హసీంబేగ్‌ను సోమవారం జవ్వారుపేటలో ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో టీడీపీ, ముస్లిం మైనారిటీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, ఇలియాస్ పాషా, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారి కె.వి.రామకృష్ణయ్య

మహిళలకు ఉచిత న్యాయసహాయం అందిస్తాం

గూడూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కప్పలదొడ్డి గ్రామంలో సోమవారం దేవల మహర్షి వీవర్స్ సొసైటీ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయాధికారి కె.వి. రామకృష్ణయ్య మాట్లాడుతూ, మహిళలకు ఎదురయ్యే సమస్యలపై ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందన్నారు. న్యాయవాదులు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించారు. కార్యదర్శి ముసలయ్య, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎల్.రాణి, సీడీపీవో కె. గ్లోరీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషశ్రీ, గ్రామ సర్పంచ్ యక్కల మాధవి, ఎంపీటీసీ సభ్యురాలు పి. తేజోవతి, కప్పలదొడ్డి గ్రామ హెల్త్ ఎంఎల్‌హెచ్‌వి, ఆశ వర్కర్లు, మొవ్వ సీడీపీ ప్రసన్న, ఐసీడీఎస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

గణేష్ ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణ మృతి



చల్లపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లిలో ప్రముఖ శ్రీగణేష్ ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణ(62) సోమవారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. రాధాకృష్ణ తండ్రి ఆదిశేషయ్య ఆరేడు దశాబ్దాల క్రితమే చల్లపల్లిలో ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించగా, తండ్రి తదనంతరం సుదీర్ఘ కాలంగా రాధాకృష్ణ ప్రెస్‌ను నడుపుతున్నారు. నాయీబ్రాహ్మణ సంఘం నేతగా, ప్రముఖునిగా చల్లపల్లి మండలంలో ఆయన అందరికీ చిరపరచితులు. రాధాకృష్ణకు కుమారుడు ఉన్నారు. ప్రధాన సెంటరులోని ప్రెస్ వద్ద భౌతికకాయాన్ని ఉంచారు. రాధాకృష్ణ మృతిపట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ప్రముఖులు సజ్జా చలపతిరావు, గొర్రెపాటి విచ్చేశ్వరరావు, కస్తూరి ప్రసాద్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



మండలి కృష్ణారావుకు ఘననివాళి

అవనిగడ్డ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ వంతెన సెంటర్ లో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కృష్ణారావు విగ్రహానికి పీఏసీఎస్ అధ్యక్షులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివి మార్కెట్ యార్డు ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, కూటమి నేతలు బండే కనకదుర్గ, బండే రాఘవ, జి.వి.నగరాయులు, ఘంటసాల కన్నయ్య, లింగం బాబురావు, అన్నపరెడ్డి రామదాసు, ముళ్లపూడి శ్రీనివాసరావు, గరికపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఘంటసాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఘంటసాల గ్రామసర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ అన్నారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఘంటసాల గ్రామ సచివాలయం వద్ద బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాసవ్య మహిళా మండలి కో-ఆర్డినేటర్ సిహెచ్.ఉషారాణి మాట్లాడుతూ చిన్నవయస్సులో వివాహాల చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. బాల్య వివాహాలు చేస్తే శారీరక, మానసిక రుగ్మతులకు బాలికలు గురవుతారని తెలిపారు. సమాజంలో బాలికలు, మహిళల పట్ల వివక్షత లేకుండా చూడాలని తెలిపారు. ఎంఈవో-2 మోమిన్, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, వాసవ్య మహిళా మండలి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.దివ్య, సీఎస్‌డబ్ల్యూ ఆర్.దివ్య, పాల్గొన్నారు.

మల్లవోలు పీహెచ్‌సీ తనిఖీ



మల్లవోలు ప్రాథమక ఆరోగ్యక ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డాక్టర్ నిరీక్షణ

గూడూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ నిరీక్షణ సోమవారం గూడూరు మండలం మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్ఏఎస్‌ఏ, స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఆసుపత్రినికి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. మల్లవోలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూపశ్రీ, ఎంపీహెచ్‌ఈవో వీరయ్య, హెచ్ఎస్ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్ హరగోపాల్, స్టాఫ్ నర్స్ దివ్య పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతను సాధిద్దాం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు విద్యావంతులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో బీరం వెంకటరమణతో పాటు పలువురు పాఠకులు పాల్గొన్నారు. ఈడేపల్లి గ్రంథాలయంలో లైబ్రేరియన్ కోన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం జరిగింది.

ఎరువులు సక్రమంగా అందించాలంటూ సీపీఐ ధర్నా



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి వడుగు చైతన్యకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మోదుమూడి రామారావు, యర్రంశెట్టి ఈశ్వరరావు, తాడిపర్తి రామకృష్ణ, తురగా లక్ష్మయ్య, వడుగు రత్నకుమారి, తిరులమశెట్టి పాండురంగారావు, లంకే మణి, మోకా సునీత తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానాలు

చల్లపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్రదానాలు జరిగాయి. చల్లపల్లి ప్రముఖులు వక్కలగడ్డ రాధాకృష్ణ, ఉప్పల మురళీమోహన్ సోమవారం గుండెపోటుతో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న వాసవీక్లబ్ ప్రతినిధులు అన్నవరపు లక్ష్మి, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు మృతుల కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా, వారు పెద్దమనసుతో అంగీకరించారు. ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి టెక్నీషియన్ మహేష్ చల్లపల్లి వచ్చి మృతి చెందిన ఇరువురి నేత్రాల నుంచి కార్నియాలు సేకరించారు. వాసవీక్లబ్ ప్రతినిధులు తమ్మన సతీష్‌కుమార్, మాజేటి పాండురంగారావు సహకారం అందించారు. జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, శివప్రసాద్, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు చెల్లించాలి



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు విడుదల చేయాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం ముస్లింలు ధర్నా నిర్వహించారు. మహమ్మద్ ఖాశిం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో 2025 జనవరి నుంచి 2025 సెప్టెంబర్ వరకు పెండింగ్ గౌరవ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ప్రతి నెలా ఒకటో తేదీన గౌరవ వేతనం చెల్లించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209500

FLAT FOR SALE
» N/E 3 B/R 45 లక్షలు, పటమట సెంటరు విజయవాడ 5 కబోర్డ్సు, 2 సర్వీసులు, 15 వేలు రెంటు, గ్రూపు హౌస్, 3వ ఫ్లోరు, బైకు పార్కింగ్, లిఫ్ట్ ప్రొవిజన్, ✆ 90639 33309
AJB -685

WANTED
» గుణదల పడవలరేవు సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పిచ్చమ్మతల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అర్చకులు కావలెను. ✆ 98858 20778
AJB -3

EDUCATION
» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్టు 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678
AJB -93

S/V - WANTED
★ Wanted Experienced Godown Incharge & Packing Boys for Medical Agencies. Srinivasa Drugs, Bhavanipuram, VJA. Ph: 9704071271
AJH-16041

VEHICLE FOR SALE
» Tata Motors Finance used Vehicles Yard Auction at Vivek Stock yard, Prasadampadu, Vijayawada on 10/09/2025. Vehicles Details : Tata Ace / Eicher / Intra V 30 / V50 / Lorry's For Details : Cell : 91336 04568, 98858 43173 bidkaro.net TEAM.
AJB -95

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737